ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -361 | పేజీలు - 8 | వెల - 03/- | ఆదివారం 19 ఏప్రిల్ 2026



## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు

అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం

తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్

**చెన్నై,ఏప్రిల్18(ఆర్‌ఎన్‌ఎ):** మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. **2లో...**

## మహిళా బిల్లు అడ్డుకోవడం
# భ్రూణహత్యే..!

### విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకోవడం ఖాయం మోదీ

మహిళలకు విపక్షాలు వ్యతిరేకం


బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి

ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి

కేబినెట్ భేటీలో ప్రధాని మోడీ సూచన

కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు

13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు



**న్యూఢిల్లీ ఏప్రిల్ 18,( రిపబ్లిక్ న్యూస్ ):**
మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం**మిగతా 2లో...**

## మహిళా బిల్లును అడ్డుకోవడం
# దుర్మార్గం..!




మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్

ఇప్పటికే 30 ఏళ్లుగా మోసం చేస్తోంది

మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం

నిడదవోలులో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిరసన

ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబు కాంగ్రెస్‌పై ధ్వజం

**నిడదవోలు, ఏప్రిల్ 18,( రిపబ్లిక్ న్యూస్ ):**
మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో**మిగతా 2లో...**

# హర్మూజ్‌పై మళ్లీ పీటముడి

### మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన

**టెహ్రాన్, ఏప్రిల్ 18,( రిపబ్లిక్ న్యూస్ ):**
పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకుందనే ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అమెరికా తమ నౌకలపై విధించిన సముద్ర నిర్బంధం కొనసాగుతుండడమే ఇందుకు కారణమని టెహ్రాన్ పేర్కొంది. హోర్ముజ్‌పై కట్టుదిట్టమైన నియంత్రణ విధించినట్లు **మిగతా 2లో...**



# జర్నలిస్టులు ఉగ్రవాదులా?

### టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధిస్తోందని జగన్ ఆరోపణ

జర్నలిస్టులు పూడి శ్రీహరి, కేవీఆర్‌పై కేసులను ప్రస్తావించిన జగన్

**అమరావతి ఏప్రిల్ 18,( రిపబ్లిక్ న్యూస్ ):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని, ప్రత్యేకంగా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే దేశద్రోహమా అని నిలదీశారు. **2లో...**



# పునర్వికకు పునర్జన్మ

### ఖరీదైన ఇంజక్షన్‌కు లోకేశ్ సాయం



**అమరావతి ఏప్రిల్ 18,( రిపబ్లిక్ న్యూస్ ):**
అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ టైప్-1) వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక అనే చిన్నారికి శనివారం వైద్యులు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ చేసినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ మేరకు తాను ఇచ్చిన హామీ నెరవేరిందంటూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఈ చిన్నారికి ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరమైన విషయం తెలిసిందే. దాతలు స్పందించి రూ.10 కోట్లు మేర సమకూర్చగా.. చిన్నారి తల్లిదండ్రులు 'ఎక్స్'లో చేసిన అభ్యర్థనకు స్పందించిన మంత్రి నారా లోకేశ్ . మిగతా రూ.6 కోట్లు సమకూర్చడం తన బాధ్యత అని ఆ కుటుంబానికి ఫిబ్రవరిలో హామీ ఇచ్చారు. ఈ మేరకు విదేశాల నుంచి జోల్ జెన్ స్మా ఇంజెక్షన్‌ను లోకేశ్ తెప్పించగా.. ఆయన సమక్షంలోనే హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో వైద్యులు శనివారం పునర్వికకు ఇంజెక్షన్ చేశారు. **మిగతా 2లో...**

## జూన్ నాటికి పట్టణాల్లో
# 100 శాతం చెత్త తొలగింపు లక్ష్యం

మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం

పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం

రాజధాని అమరావతి రైతుల త్యాగం మరువలేనిది

రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటోంది

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు




**నిడదవోలు, ఏప్రిల్ 18,( రిపబ్లిక్ న్యూస్ ):**
గోదావరి పుష్కరాలను వచ్చే యేడు బ్రహ్మాండంగా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అప్పటిలోగా పోలవరం పూర్తి చేస్తామని అన్నారు. గోదావరి పుష్కరాలను మూడోసారి నిర్వహించే అదృష్టం తనకే దక్కిందని అన్నారు. పుష్కరాల కంటే ముందుగానే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు.**మిగతా 2లో...**

## దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత
# నేను తీసుకుంటా

2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమన్న రేవంత్ రెడ్డి

డీలిమిటేషన్ పేరుతో బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని కుట్ర చేసిందని ఆగ్రహం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18,( రిపబ్లిక్ న్యూస్ ):** మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు**మిగతా 2లో...**



# పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

అధికారులతో సమావేశంలో అస్వస్థతకు గురైన పవన్

వారం నుంచి పది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన

పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని వెల్లడి

పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ ప్రకటన

**అమరావతి ఏప్రిల్ 18,( రిపబ్లిక్ న్యూస్ ):**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం ఉదయం అధికారులతో సమావేశంలో **మిగతా 2లో...**

## మైనారిటీలకు అండగా ప్రభుత్వం

విజయవాడ లో హజ్ భవన్ నిర్మిస్తాం.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మక్కా లో ప్రార్థించండి.

హజ్ యాత్రికులను కోరిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

మొదటి దశలో హజ్ యాత్రకు జెండా ఊపి ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు.



**2లో.**

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం

**మొదటిపేజీ తరువాయి**

ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నిమ్మల రామ్మోహన్ నాయుడు, క ందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది కదా అని



అన్నారు. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయీ హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే తనకు బాధ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, సమాన ఆస్తి హక్కును దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కల్పించారని ఉద్ఘాటించారు. ఏపీ డ్వాక్రా మహిళలు దేశ వ్యాప్తంగా నెంబర్ వన్‌గా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వరకట్న సమస్య పోయిందని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలే భర్త కంటే ఎక్కువ సంపాదిస్తున్నారంటే, అది ఆడబిడ్డల శక్తి అని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అనుకుని ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యేదని.. కానీ ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఈ నాటిది కాదని చెప్పుకొచ్చారు. మహిళలకు ఎప్పుడు న్యాయం చేయని పార్టీ, ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. మహిళలకు రిజర్వేషన్లు వచ్చేవరకు పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

# దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా

**మొదటిపేజీ తరువాయి .**

మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓ టమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తెలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకోవాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# మైనారిటీలకు అండగా ప్రభుత్వం.

**అమరావతి ఏప్రిల్ 18,( రిపబ్లిక్ న్యూస్ ):**

రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటూ అండగా నిలుస్తున్నదని రాష్ట్ర మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి మొదటి దశలో 156 మంది యాత్రికులు హజ్ యాత్రకు బయలుదేరారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున గన్నవరం వద్ద ఎస్ఎం కన్వెన్షన్ సెంటర్లో హజ్ యాత్రికులకు విడిది సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో రాష్ట్ర హజ్ కమిటీ పర్యవేక్షణలో విడిది కేంద్రం నుంచి గన్నవరం విమానాశ్రయం వరకు యాత్రికులను తీసుకువెళ్లేందుకు ప్రత్యేకంగా బస్సులు, కార్గో వ్యాన్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. మొదటి దశలో హజ్ యాత్రకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహమ్మద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ సీఈవో గౌస్ పీర్ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు.

**మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత- మంత్రి ఫరూక్**

హజ్ యాత్రికులను ఉద్దేశించి మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 6090 కోట్ల భారీ బడ్జెట్ మైనార్టీల




సంక్షేమానికి కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. ఇమాములు, మౌజనులకు గౌరవ వేతనాలు ఇవ్వడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా షాదిఖానా ల నిర్మాణం, మసీదుల, ఖబరస్థాన్ల మరమ్మతులకు నిధులు ఖర్చు చేయడం జరుగుతున్నదని అన్నారు. ఉర్దూ పాఠశాలల అభివృద్ధి, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేకంగా శిక్షణ ఏర్పాట్లు, పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ తదితర ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ మైనారిటీల పక్షపాతి ప్రభుత్వంగా కూటమి పాలన సాగిస్తున్నదని అన్నారు. విజయవాడలో అన్ని సౌకర్యాలు, అత్యాధునిక మౌళిక సదుపాయాలతో హజ్ భవన్ నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని, త్వరలోనే నిర్మాణ కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేందుకు దైవానుగ్రహం ప్రసాధించాలని హజ్ యాత్రలో పవిత్ర మక్కా స్థలంలో ప్రార్థించాలని హజ్ యాత్రికులను మంత్రి ఫరూక్ కోరారు. ప్రస్తుత ఏడాదిలో ఆంధ్రప్రదేశ్ నుంచి దాదాపు 2000మంది హజ్ యాత్రకు బయలుదేరుతున్నారని అన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి రెండు దశల్లో 333 మంది హజ్ కి బయలుదేరుతుండగా, మొదటి దశలో 156 మంది, రెండవ దశలో (19 వ తేది, ఆదివారం నాడు)177 మంది మదీనా కు వెళ్తారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. గన్నవరం నుంచి బయలుదేరే ప్రతి హజ్ యాత్రికుని కి కూటమి ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయం అందించడం జరుగుతున్నదని మంత్రి ఫరూక్ అన్నారు.

**చిత్తశుద్ధికి నిదర్శనం ప్రభుత్వ పథకాలు- మంత్రి కొల్లు రవీంద్ర**

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావిస్తూ జీవితంలో ఒక్కసారి అయినా మక్కా వెళ్లాలని కోరుకుంటారని అలాంటి హజ్ యాత్ర ప్రారంభోత్సవానికి హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మైనారిటీ సోదరుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే నిదర్శనమని అన్నారు. రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష మాట్లాడుతూ గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరుతున్న యాత్రికులకు అన్ని రకాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, విడిది కేంద్రం వద్ద సౌకర్యాలతో పాటు, హజ్ యాత్రలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణ ఏర్పాట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా,వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ నాటికి పట్టణాల్లో 100 శాతం చెత్త తొలగింపు లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో, 2024లో వచ్చిన మెజార్టీ ఎప్పుడూ చూడలేదని ప్రస్తావించారు. తెలిపారు. అమరావతి రాజధానిగా కేంద్రం ఓ బిల్లు తెచ్చిందని పేర్కొన్నారు. అమరావతి రైతుల త్యాగం మరువలేనిదన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడానికి జగన్ అండ్ కోకు మనసొప్పదని విమర్శించారు. పేదలకు అన్నం పెట్టలేని పార్టీలు ఉన్నా ఒక్కటే.. లేకున్నా ఒక్కటేనని ఆగ్రహించారు. అందరినీ నరుకుతామని చెప్పి, నరబలి ఇస్తామని ఆ పార్టీ శ్రేణులు అంటున్నాయని దుయ్యబట్టారు. ఇక్కడ ఉన్నది 1995 సీబీఎన్.. ఆ గొడ్డలి పార్టీ ఆగడాలను సాగనివ్వనని సీఎం హెచ్చరించారు. ఆడబిడ్డలను చట్టసభల్లో చూడాలనేదే తన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలు మనుగడ సాగించలేకుండా చేయాలని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఎన్నికల ముందు చెప్పానని తెలిపారు. 'మన ఇల్లు - మన వీధి - మన ఊరు' అనే ఆలోచన ప్రజలకు రావాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కోసం 15 నెలలుగా కష్టపడుతున్నానని పేర్కొన్నారు. ఈ శనివారం 'జలధార జలహారతి' అనే థీమ్‌తో ముందుకు వచ్చానని.. వంద రోజులు కార్యాచరణతో పనిచేస్తానని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రంలో నూటికి నూరు శాతం చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటామని తెలిపారు. చెత్తే మన సమస్య.. మన ఆరోగ్యానికి సమస్య అని చెప్పారు. 13 నగరాల్లో స్వీపింగ్ యంత్రాలు తెస్తున్నామని.. టెండర్లు పిలిచామన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు.

# మహిళా బిల్లు అడ్డుకోవడం భ్రూణహత్యే

**మొదటిపేజీ తరువాయి**

చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

# మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

**మొదటిపేజీ తరువాయి**

మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాల ను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు.

# పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

**మొదటిపేజీ తరువాయి**

ఉండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు.
వ్యక్తిగత వైద్యుల సూచన మేరకు శుక్రవారం నాటి అధికారిక కార్యక్రమాలను కూడా పవన్ కల్యాణ్ రద్దు చేసుకున్నారు. ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలతో పాటు ఎంఆర్ఐ కూడా నిర్వహించారు.
రిపోర్టులను సమీక్షించిన వైద్యులు, శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించి విజయవంతంగా పూర్తి చేశారు.
వారం నుంచి పది రోజుల పాటు విశ్రాంతి తీసుకున్న తర్వాత పవన్ కల్యాణ్ తిరిగి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని వైద్యులు తెలిపారు. అయితే, ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి గణనీయమైన సమయం పడుతుందని, దీర్ఘకాలికంగా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వివరాలను జనసేన అధ్యక్షుడి రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు.కాగా, పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించినట్టు తెలుస్తోంది.

# పునర్వికకు పునర్జన్మ

**మొదటిపేజీ తరువాయి**

ఈ నేపథ్యంలో 'నా హామీ నెరవేరింది. పునర్వికకు ఈ రోజు ఇంజెక్షన్ చేశారు. నూరేళ్లు జీవించు చిట్టి తల్లీ' అని పేర్కొంటూ లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. తమకు అండగా నిలిచి, తమ పాప ప్రాణాల్ని కాపాడేందుకు సాయం చేసిన మంత్రి లోకేశ్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో పునర్వికను బతికించాలని డొనేషన్స్ పేరుతో మహా యజ్ఞమే జరిగింది. ఎట్టకేలకు ప్రభుత్వం సైతం దిగి వచ్చింది. సోషల్ మీడియాలో వచ్చిన డోనేషన్‌తో పాటు ప్రభుత్వం సహాయం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ ముందుకు వచ్చారు. ఇంజక్షన్ అమెరికా నుంచి హైదరాబాద్ తెప్పించడానికి సాయం చేశారు. రూ. 16 కోట్లలో రూ. 10 కోట్ల విరాళాలు సేకరించగా.. మిగిలిన రూ.6 కోట్లు సమీకరించారు. పుర్విక భవిష్యత్తుకు సైతం హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగలి సురేశ్‌కుమార్, పుష్పావతి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె పునర్వికశ్రీ 2025 మే 12న జన్మించింది. పునర్విక ఆరు నెలలైన తన శరీరాన్ని కదిలించలేక పోయింది. దీంతో కంగారు పడిన పేరెంట్స్ సమీప కర్నూలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. ఆ డాక్టర్ల సిఫార్స్ మేరకు హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పటల్‌కు తీసుకెళ్లారు.. చిన్నారిని పరిస్థితి, రిపోర్ట్సను పూర్తిగా పరిశీలించిన వైద్యులు అరుదైన సమస్యను గుర్తించారు. స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే జన్యుపరమైన సమస్య ఉందని స్పష్టం చేశారు. అది వెన్నెముకలోని నరాల కణాలను దెబ్బతీసే ఒక జన్యుపరమైన వ్యాధి. ఇది కండరాల బలహీనత, క్షీణతకు దారితీస్తుంది. ఈ వ్యాధి వల్ల నడక, శ్వాస, మింగడం, కదలికలు కష్టమవుతాయి. ఇది తరచుగా పిల్లలలో కనిపిస్తుంది. దీనికి న్యూసిన్సెన్, జో÷-జలెన్స్మా, రిస్డిఎ÷-లామ్ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అయితే.. ఒక్క ఇంజెక్షన్ విలువ రూ. 16 కోట్లు ఉంటుంది. ఆ ఇంజెక్షన్ ద్వారా పునర్విక బతుకుతుందట. ఇక ఆ పాప బతకాలంటే రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ అవసరమని ఓ ఇస్టాగ్రామ్ కంటెంట్ క్రియేటర్ గతంలో ఓ వీడియో రిలీజ్ చేశాడు. దీంతో తెలుగు యువత ఒక్కసారిగా ముందుకు వచ్చింది. ప్రభుత్వం సైతం స్పందించడంతో పునర్విక ప్రాణం నిలబడింది.

# హర్మూజ్‌పై మళ్లీ పీటముడి

**మొదటిపేజీ తరువాయి**

ప్రకటించింది. అమెరికా తన నిర్బంధాన్ని ఎత్తివేయకపోతే జలసంధి పూర్తిగా తెరవబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. హోర్ముజ్‌ను తెరిచినప్పటికీ ఇరాన్ నౌకలపై తమ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలను పెంచింది. హోర్ముజ్ జలసంధి గురించి, శాంతి ఒప్పందం గురించి ట్రంప్ సోషల్ మీడియాలో చేస్తున్న పోస్టులన్నీ అబద్దాలేనని, దౌత్య చర్చలపై ముందుకు సాగుతుండగా ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇరాన్ అంగీకరించదని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. కాగా, అమెరికా-ఇరాన్ మధ్య ఏప్రిల్ 20న రెండో దఫా శాంతి చర్చలు జరగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే ఇవి జరగబోతున్నట్టు ఇరాన్ మీడియా పేర్కొంటోంది. అయితే ఈ శాంతి చర్చలు వేదిక, తేదీ గురించి అమెరికా ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధిని తెరుస్తామని ప్రకటించిన ఇరాన్ మళ్లీ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. శనివారం తాజాగా మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బందనం ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధిని మూసివేసి రవాణాను అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో ఇరాన్ అణు ఒప్పందానికి వచ్చే వరకు ఈ జలసంధి దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇరాన్ హర్మూజ్‌ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.కాగా, ట్రంప్ శనివారం 'కొన్ని మంచి వార్తలున్నాయని చెప్పుకొచ్చారు. బుధవారంలోగా ఒప్పందం కుదరకపోతే యుద్ధంలో కాల్పుల విరమణను పొడిగించకపోవచ్చని ఆయన అన్నారు. ట్రంప్ వ్యాఖ్యల అనంతరం ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది.

# జర్నలిస్టులు ఉగ్రవాదులా?

**మొదటిపేజీ తరువాయి**

ఇది జంగిల్ రాజ్ కాదా అని ఆయన ప్రశ్నించారు.సీనియర్ జర్నలిస్టులైన పూడి శ్రీహరి, కేవీఆర్‌లపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు జగన్ తెలిపారు. "బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పూడి శ్రీహరి చేసిన తప్పేంటి? అతనిపై అక్రమ కేసులు పెట్టి, ఇంట్లో సోదాలు చేయడానికి అతనేమైనా ఉగ్రవాదా? టెర్రరిస్టా?" అని జగన్ ప్రశ్నించారు. అదేవిధంగా, తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కేవీఆర్ ఇంట్లో లేని సమయంలో ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమని ఆరోపించారు. పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా అని నిలదీశారు.గడిచిన రెండేళ్లలో మహిళలు, బాలికలపై జరిగిన ఎన్నో దాడుల ఘటనల్లో నిందితులపై చర్యలు తీసుకోని ప్రభుత్వం, తమను ప్రశ్నించిన వారిపై మాత్రం వెంటనే కేసులు పెడుతోందని జగన్ విమర్శించారు. "మీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసినా వారిపై చర్యలు తీసుకోలేదు. కానీ, వాస్తవాలు మాట్లాడితే మీకు ఎందుకు అంత ఉలుకు?" అని ప్రశ్నించారు.

ప్రజా రిపబ్లిక్

ఆదివారం 19 ఏప్రిల్ 2026

# స్వచ్ఛతతో స్వర్ణాంధ్ర దిశగా దేవనకొండ ముందడుగు

## దేవనకొండలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవంతం :- ఎంపీడీవో జ్యోతి

**దేవనకొండ ఏప్రిల్ 18( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమం శనివారం ఎంపీడీవో జ్యోతి మరియు కార్యదర్శి రాముడు యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది.
పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.సచివాలయ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పారిశుద్ధ్య కార్మికులు చురుకుగా పనిచేశారు.గ్రామ ప్రజలు కూడా స్వచ్ఛత కార్యక్రమానికి సహకరించారు.గ్రామంలోని వీధులు, కాలనీలలో శుభ్రత పనులు చేపట్టారు.చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచారు.
ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అధికారులు సూచించారు.చెత్తను వేర్వేరు కుండీలలో వేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టారు.ఈ సందర్భంగా ఎంపీడీవో జ్యోతి




మాట్లాడుతూ,స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలని పిలుపునిచ్చారు.
కార్యదర్శి రాముడు యాదవ్ మాట్లాడుతూ,
ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో ప్రజల సహకారం అవసరమని చెప్పారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.పారిశుద్ధ్య కార్మికుల సేవలను అధికారులు ప్రశంసించారు.వారి కృషితో గ్రామాలు పరిశుభ్రంగా మారుతున్నాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో అవగాహన ర్యాలీ కూడా నిర్వహించారు.ప్రజలు స్వచ్ఛతపై నినాదాలు చేస్తూ పాల్గొన్నారు.ప్రతి ఇంటి ముందు శుభ్రత పాటించాలని సూచించారు.శుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వివరించారు.మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాలన్నారు.స్వచ్ఛతతో పాటు హరితవనం పెంపుదలకు ప్రాధాన్యత ఇచ్చారు.
ప్రతి వారం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.గ్రామ స్థాయిలో ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు.స్వచ్ఛ గ్రామం ఆరోగ్యకరమైన జీవనం లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగింది.
మొత్తంగా దేవనకొండ మండలంలో నిర్వహించిన ఈ కార్యక్రమంస్వచ్ఛతపై మంచి సందేశాన్ని అందించింది.

# మరణించిన పెంచికల పల్లె అంకాలమ్మ కుటుంబానికి కళాకారుల సంఘం తరపున 5వేలు అందజేసిన మండల అధ్యక్షుడు బి.నాగలింగయ్య.





**పాములపాడు ఏప్రిల్ 18 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, పెంచికల పల్లె గ్రామం, యాండ్ల అంకాలమ్మ 1872/11, భజన కళాకారిణి ఆకస్మికంగా మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రీ వేంకటేశ్వర స్వామిని మనసారా ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. భజన కళాకారులకు సహాయనిధిగా ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ లో వారు రూ: 100/- సభ్యత్వం కట్టి చేరినందున ఆమె మరణించిన సందర్భంగా కుటుంబానికి అఖిలభారత ప్రాచీన తెలుగు జానపద వృత్తి కళాకారుల సంఘం తిరుపతి నుండి 5,000/- రూపాయలు, జిల్లా అధ్యక్షుడు నాగేష్ నాయకత్వంలో మండల అధ్యక్షుడు మరియు బృందం లీడర్ నాగలింగయ్య ద్వారా అందజేయడం జరిగింది. దీని ఉద్దేశం గ్రామాలలో భజన సంస్కృతి మరింత పెరగడానికి, భజన కళాకారులు భజన చేయడానికి ముందుకు వచ్చేదానికి, మన ఆధ్యాత్మిక ధర్మప్రచారం మరింత పెంచడానికి మావంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. మాకు మీరంతా సహకరించాలని జాతీయ అధ్యక్షులు పులిమామిడి యాదగిరి కోరారు.

# పిల్లల పెళ్లి కాదు భవిష్యత్తే ముఖ్యం

## : బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కార్యక్రమం

### బాల్యాన్ని కాపాడండి

### బాల్య వివాహాలకు చెక్ పెట్టే ప్రయత్నం

**దేవనకొండ ఏప్రిల్ 18( ప్రజారిపబ్లిక్ న్యూస్ ):-**
దేవనకొండ గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టబడింది.ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆస్పరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
సీడీపీఓ మద్దమ్మ గారి నేతృత్వంలో కళాజాథ నిర్వహించారు.ప్రజల్లో అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
గ్రామంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.
కళాకారులు వివిధ రూపాల్లో సందేశాలను అందించారు.
పాటల ద్వారా బాల్య వివాహాల ప్రమాదాలను వివరించారు.నాటికల ద్వారా సామాజిక సమస్యలను చూపించారు.నృత్యాల ద్వారా ప్రజలను ఆకట్టుకున్నారు.




బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు.బాలికల విద్యపై దీని ప్రభావం గురించి చెప్పారు.పిల్లల చదువు మధ్యలోనే ఆగిపోతుందని తెలిపారు.ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.తల్లి మరియు శిశువు ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు.
బాల్య వివాహాలు భవిష్యత్తును చీకటిలోకి నెడతాయని పేర్కొన్నారు.పిల్లల హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు.సమాజ అభివృద్ధికి ఇది అడ్డంకిగా మారుతుందని తెలిపారు.సీడీపీఓ మద్దమ్మ ముఖ్య ప్రసంగం చేశారు.బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు.తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలని కోరారు.సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.శివలింగమ్మ, చందన, షాహినా పాల్గొన్నారు.డీసీపీవో శారద కూడా హాజరయ్యారు.ఐసీపీఎస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.అంగన్వాడి కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు.స్థానిక మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.
యువత కూడా ఆసక్తిగా పాల్గొన్నారు.గ్రామ ప్రజలు కార్యక్రమాన్ని ఆదరించారు.కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ప్రజల్లో అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు.బాల్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.
బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలని నినాదించారు.పిల్లల భవిష్యత్తు రక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు.

# హుసేనాపురం గ్రామంలో బడి పిలుస్తుంది అవగ్రహణ కార్యక్రమం నిర్వహించిన ఎంఈఓజీ ఓంకార్ యాదవ్

**ఓర్వకల్లు ప్రతిని, ఏప్రిల్ 18,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజునఎంఈఓ జీ ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓర్వకల్లు మండలంహుసేనాపురం గ్రామ విద్యార్థులతో కలిసి బడి పిలుస్తుంది ,ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా గ్రామంలో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, బడి మధ్యలో మానివేసిన విద్యార్థులు కూడా బడిలో చేరాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.








# దేవనకొండలో నూతన ఎంఈవోగా ఉస్మాన్ భాష బాధ్యతల స్వీకారం

**దేవనకొండ ఏప్రిల్ 18 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలో నూతన మండల విద్యాధికారి (ఎంఈవో)గా ఉస్మాన్ భాష బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో సాదాసీదాగా కార్యక్రమం నిర్వహించారు.ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఉస్మాన్ భాష తెలిపారు .ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడం తన ప్రధాన



లక్ష్యమన్నారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు.విద్యార్థుల హాజరు శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.డ్రాప్‌ఔట్‌లను తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానన్నారు.పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు.డిజిటల్ విద్యను ప్రోత్సహించే చర్యలు తీసుకుంటానన్నారు.తల్లిదండ్రుల భాగస్వామ్యంతో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తానన్నారు.విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.
పాఠశాలల పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగిస్తానని చెప్పారు.ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేస్తానని తెలిపారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ, విలువల పెంపుపై దృష్టి సారిస్తానన్నారు.ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.నూతన ఎంఈవోగా ఆయన నియామకంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# రీసర్వే గ్రామసభ అవగాహన ర్యాలీ ఓర్వకల్లు




**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 18,(పూజా రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం కేంద్రంలో గ్రామ సభ మరియు ర్యాలీ కార్యక్రమం కి ముఖ్య అతిథులుగా డిప్యూటీ కలెక్టరు, మండలతహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఐఅశీం రిసర్వే డిప్యూటీ తహసీల్దార్ , మండల సర్వేయర్ , వీఆర్వో లు, విలేజ్ సర్వేయర్ లు, పంచాయతీ కార్యాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు మరియు గ్రామ రైతులు సమక్షం లో నిర్వహించడం జరిగినది


# వాటర్ పాజిటివ్ ఆంధ్ర దిశగా అడుగు

## కరివేముల చెరువు పరిశీలనలో ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి వైకుంఠం జ్యోతి

**దేవనకొండ ఏప్రిల్18( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలోని కరివేముల గ్రామంలో ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "వాటర్ పాజిటివ్ ఆంధ్ర" కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా కరివేముల గ్రామంలోని చెరువును ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షపు నీరు సంగ్రహణకు సంబంధించిన చెరువులు, కుంటలు శుభ్రపరిచే పనులు మరియు వాటి సంరక్షణపై అధికారులు, స్థానిక నాయకులకు పలు సూచనలు చేశారు.
కార్యక్రమం ప్రారంభానికి ముందు చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా గంగమ్మకు జల హారతి సమర్పించారు.
చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని, రైతులకు నీటి సమస్య తగ్గుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులను కాపాడటమే ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్



మల్లేపల్లి రంగుడు, మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప, రామారావు నాయుడు, బండిగింజల రంగన్న, గిడ్డయ్య గౌడ్, ఆకుల వీరేష్, వెంకటస్వామి గౌడ్, సర్పంచులు నాగరాజు గౌడ్, వెలమకూరు భాస్కర్, చిన్న రామప్ప, రాజా సాహెబ్, వన్నూర్ బడే సాహెబ్, మాచపురం సురేష్, సంజప్ప, దేవేంద్ర గౌడ్, చిట్యాల రామాంజనేయులు, డీలర్ బండ్లయ్య, తేర్నెకల్ చిన్న రాముడు, పరామల నాగేష్, గుడిమిరాళ్ల, కౌలుట్ల, సింగాపురం మహేష్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని చెరువుల సంరక్షణకు తమ వంతు సహకారం





అందించాలని నాయకులు పిలుపునిచ్చారు.
"వాటర్ పాజిటివ్ ఆంధ్ర" కార్యక్రమం ద్వారా నీటి వనరుల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామీణాభివృద్ధికి దోహదపడనున్నాయి అని తెలియజేశారు.

# చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం అనేది అత్యంత అవశ్యకం రాజ్యాంగం ప్రకారం సమానత్వం అనేది ప్రతి ఒక్కరి హక్కు

**బుగ్గన మధుసూదన్ రెడ్డి సామాజిక విశ్లేషకుడు**

**బేతంచర్ల ప్రతినిధి, ఏప్రిల్ 18,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
రాజకీయాలలో మహిళలకు సమాన ప్రాతినిధ్యం లభిస్తే మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి, సంఘర్షణలు నివారించి,శాశ్వత శాంతి తీసుకురావడానికి ఎంతో ఉపకరిస్తుంది, గతంలో ఎన్నో సార్లు మహిళా రిజర్వేషన్ బిల్లు అనేది పార్లమెంట్ లో వీగిపోయిన నేపథ్యంలో మరోసారి మహిళా రిజర్వేషన్ బిల్లుపై 2026 ఏప్రిల్ 16 నుంచి మూడు రోజుల పాటు చర్చకు రావడం ఎంతైనా ఒక శుభ పరిణామం.ఈ ప్రత్యేక సందర్భంగా మనం మహిళా రిజర్వేషన్ బిల్లు కథా కామిషు గురించి ఒక్కసారి మనం మననం చేసుకుంటే చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత 33 % శాతం ఇచ్చి తీరాలని గతంలో అనేక సందర్భాలలో అంటే ఐకె గుజ్రాల్, దేవెగౌడ,వాజ్ బేయి,మన్మోహన్ సింగ్ వంటి వారు ప్రధానమంత్రులుగా పనిచేసిన కాలంలో సైతం మహిళా రిజర్వేషన్ బిల్లు చర్చకు వచ్చినప్పటికి అది కొన్ని అవివార్య కారణాల వల్ల అంటే అయా పార్టీల బేదాభిప్రాయల వల్ల అది పూర్తి స్థాయిలో పట్టాలెక్కలేదు అనే మాట అక్షర సత్యం.1996లో పార్లమెంట్ లో శరద్ పవార్,నితీష్ కుమార్ వంటి రాజకీయాలలో పేరు మోసిన ఉద్దండులు,నాయకులు మహిళా రిజర్వేషన్ చట్టంలో సమాంతర రిజర్వేషన్ ( హరి జంటల్ రిజర్వేషన్స్ ) ల



కోసం గట్టిగా వాదనలు వినిపించినప్పటికి అది కేవలం బూడిదలో పోసిన పన్నీరుగా మిగిలింది తప్ప కార్య రూపం దాల్చలేదు. అయితే మహిళల రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో లాటిన్ అమెరికా దేశాలు అగ్రగామిగా వున్నాయి. అంతేకాదు చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉన్న దేశాల్లో రువాండ తొలి స్థానంలో ఉంది.అక్కడ చట్టసభల్లో ఏకంగా 63.9 శాతం మహిళలు ఉండటం ఒక గొప్ప విశేషం.అయినప్పటికీ మన భారతదేశంలో మాత్రం చట్టసభల్లో మహిళలకు ప్రత్యేక ప్రాతినిధ్యం అనేది ఒక గగన కుసుమమైన వ్యవహారంగా,ఎక్కడ వేసిన గొంగళి అక్కడే లాగా మారిపోవడం అత్యంత దురదృష్టకరం.ఇది ఇలా ఉంటే ఒక కవయిత్రి సెలవిచ్చినట్లు ' మేము పాలించి పెంచిన వాళ్లే మమ్మల్ని విభజించి పాలిస్తున్నారు ' అంటే పాలించి పెంచగలిగే స్త్రీ లకు ప్రజలను పాలించడం తెలియదా ' అనే మాట అక్షర సత్యం.ఏదిఏమైనా రాజకీయాలలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం అనేది పాలనలో మరింత మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి,సంఘర్షణలను నివారించడానికి,శాశ్వత శాంతిని తీసుకురావడానికి ఎంతగానో ఉపకరిస్తుంది.అంతేకాదు మన ప్రజాస్వామిక రాజకీయాల్లో సమాన ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం అనేది చాలా ముఖ్యమైన అంశం కాబట్టి.అలాగే మన దేశం ఓబీసీ జనాభా అధికం అయినప్పటికీ రాజకీయ ప్రాతినిధ్యం మాత్రం తక్కువగా ఉండటం అత్యంత బాధాకరం,శోచనీయం.ఎందుకంటే ఓబీసీ రిజర్వేషన్ కూడా ఉంటే గ్రామీణ మహిళలు కూడా రాజకీయ అవకాశాలలోకి,ప్రాతినిధ్యంలోకి రావడానికి ఊతం ఇస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.ఏమైనా ' వస్తున్నాయి.వస్తున్నాయి నారీ శక్తి రథచక్రాల్ వస్తున్నాయ్ ',అవును ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఎట్టకేలకు ఈసారి చట్టరూపాన్ని తీసుకోవడం ఎంతైనా హర్షణీయమైన విషయం.అన్నింటికి మించి రాజ్యాంగంలో పొందుపరచినట్లు సమానత్వం అనేది అందరి హక్కు కాబట్టి రాజకీయాలలో సైతం న్యాయపరంగా మహిళలకు సమాన అవకాశాలు లభించి తీరాలి.జయ జయహో మహిళా లోకం,నారీ శక్తి! వారి హక్కులు మరో పది కాలాల పాటు అత్యంత దిగ్విజయంగా వర్ధిల్లి తీరాలి.లేచింది మహిళా లోకం, వారి దాటికి దద్దరిల్లాయి,ఉలిక్కి పడ్డాయి భారతదేశ చట్టసభలు!

# ప్రాజెక్ట్ పై భారీ వాహనాలు వెళ్తే సీజ్ తప్పదు

**ప్రాజెక్టు భద్రత, రైతుల శ్రేయస్సే నాకు ముఖ్యం**
**ఎమ్మెల్యే పరిటాల సునీత**
**పేరూరులో జలధార, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం**
**అపరిశుభ్రత, నిర్వహణలేమిలో మార్పు రావాలన్న సునీత**
**చిన్నచెరువుల్లో పనులకు నిధులు తెస్తామన్న ఎమ్మెల్యే**



**శ్రీ సత్య సాయి/ పేరూరు, ఏప్రిల్ 18,(రిపబ్లిక్ న్యూస్) :**
పేరూరు ప్రాజెక్టుపై భారీ వాహనాలు వెళ్తే సీజ్ చేయాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండలం పేరూరులో ఆమె శనివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అధికారులు, నాయకులు స్వాగతం పలికారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. ర్యాలీ నిర్వహించారు. పేరూరు బస్టాండ్ కూడలిలో పంచాయతీ పారిశుద్ధ కార్మికులతో కలిసి రోడ్లను ఊడ్చారు. అనంతరం మానవహారంగా ఏర్పడి మన గ్రామం మన వీధిని శుభ్రంగా పరిశుభ్రంగా ఉంచుకుంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని దుకాణదారులు, రైతులు, గ్రామస్థులు పంచాయతీ సిబ్బందికి సహకరించి చెత్తను నిర్దేశిత ప్రదేశాలలో మాత్రమే వేయాలని.. ఆ చెత్తను పంచాయతీ వారు తరలిస్తారని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి చెత్తబండికి ఇచ్చి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

**బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నట్టు ఫిర్యాదులు**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పేరూరు పంచాయతీ కేంద్రం ఒక పట్టణం తరహాలో అభివృద్ధి చెందడం సంతోషకరమని.. అయితే ఇక్కడ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. దుకాణాలు, కూరగాయల వ్యాపారులు ఇళ్ల ముందు చెత్తను వేయడం సరికాదన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఎంత శుభ్రం చేసినా.. మనం సహకరించకపోతే పరిశుభ్రత అన్నది సాధ్యం కాదన్నారు. తాను గ్రామానికి వచ్చినప్పుడు పూలు చల్లుతూ, టపాసులు పేల్చుతూ పర్యావరణానికి హాని కల్గిస్తూ.. చెత్త పడేలా చేశారన్నారు. దీని వలన ప్రజలకు కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. ఎవరైనా ఒకరు పూలహారం, శాలువ తీసుకొస్తే సరిపోతుందని.. మిగిలిన డబ్బుతో ఎవరికైనా సాయం చేయవచ్చన్నారు. భవిష్యత్ లో ఇలాంటివి లేకుండా చేయాలన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబునాయుడు గ్రామాలు, పట్టణాలు పర్యటిస్తూ రాష్ట్రం స్వచ్ఛంగా ఉండేలా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారన్నారు. అంత పెద్ద వ్యక్తి వచ్చి చెప్పినా కూడా మార్పు రాకపోవడం సరైంది కాదని.. ప్రజలంతా పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. అలాగే పేరూరులో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని.. వీటిలో మార్పు రావాలని.. ఎవరైనా ఇలాంటి వాటిపై సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే స్థానికంగా ఉన్న పాఠశాలలు, కళాశాలల్లోనే మన పిల్లల్ని చదివించేలా నాయకులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

**జలధార కార్యక్రమం ద్వారా నీటి వనరులను పరిరక్షించుకుందాం**
జలధార కార్యక్రమం ద్వారా మన ప్రాంతంలోని ప్రాజెక్టులు, చెరువులను బాగు చేసుకోవడంతో పాటు నీటి వనరులను పరిరక్షించుకుందామని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పేరూరు ప్రాజెక్టు, పెద్ద చెరువు, చిన్నచెరువులను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. స్థానిక మండల నాయకులు, కార్యకర్తలతో పాటు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయకట్టు క్రింద సాగు కోసం సౌకర్యాల కల్పనలో భాగంగా చిన్న చెరువు దగ్గర




గేట్లను, జంగల్ క్లియరెన్స్ ను పరిశీలించారు. డ్యామ్ కట్ట పైన గ్రావెల్ రోడ్డు, కుడి మరియు ఎడమ తూముల రిపేరు, కంపచెట్ల తొలగింపు, పూడికతీత, రాతి పిచింగ్.. పేరూరు పెద్ద చెరువు, చిన్న చెరువుల తూము రిపేరి, కట్టలకు ఇరువైపులా కంప చెట్లు తొలగించుట, పూడిక తీత, పంట కాలువ పూడికతీత, ఫీడర్ ఛానల్ కంపచెట్ల తొలగించుట, పూడికతీత వంటి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఈ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్, కమిషనర్ సూచనలు చేశారన్నారు. ఇప్పటి వరకు మండల పరిధిలో దాదాపు 20పనుల వరకు ఉన్నాయని.. వీటిని జిల్లా కలెక్టర్ ఆమోదిస్తే పనులు ప్రారంభించవచ్చన్నారు. వీటికి నిధులు వచ్చేలా చూస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. అదే సమయంలో ప్రాజెక్టుపై భారీ వాహనాలు వెళ్లడం వలన ఇబ్బంది వచ్చే పరిస్థితి ఉందని.. తమకు రైతులు, ప్రాజెక్టు శ్రేయస్సే ముఖ్యమని.. ఇక పై అలాంటివి ఇక్కడ వాహనాలు వెళ్తే సీజ్ చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# పెండింగ్ బిల్లుల మంజూరులో చైర్మన్ కీలక పాత్ర

**ఏడీసీసీబీ ఉద్యోగుల ఆనందోత్సాహం -చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డికి కృతజ్ఞతలు**



**అనంతపురం సంక్షేమం, ఏప్రిల్ 18,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (ఏడీసీసీబీ) ఉద్యోగుల చిరకాల స్వప్నమైన వేతన సవరణను సాకారం చేస్తూ, చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి పై సిబ్బంది ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఏడీసీసీబీ ఉద్యోగులకు సంబంధించి గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను మంజూరు చేయడంలో చైర్మన్ కేశవరెడ్డి కీలక పాత్ర పోషించారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఈ చారిత్రాత్మక ఒప్పందాన్ని అమలు చేయడంలో ఆయన చూపిన చొరవను అధికారులు, సిబ్బంది కొనియాడుతున్నారు.

**బ్యాంకు లాభాల బాటలో నడిపించడంలో తనదైన ముద్ర**
ఈ సందర్భంగా ఏడీసీసీబీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ చైర్మన్ కేశవరెడ్డి కేవలం బ్యాంకు అభివృద్ధిపైనే కాకుండా, బ్యాంకుకు వెన్నెముకగా నిలిచే ఉద్యోగుల సమస్యలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు. ఈ వేతన సవరణ ద్వారా సిబ్బంది కుటుంబాల్లో వెలుగులు నిండాయని, అయితే వారికి మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము“ అని పేర్కొన్నారు.కేశవరెడ్డి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అటు రైతులకు రుణాలు అందించడంలోనూ, ఇటు బ్యాంకును లాభాల బాటలో నడిపించడంలోనూ తనదైన ముద్ర వేశారన్నారు. ఇప్పుడు ఉద్యోగుల పక్షపాతిగా నిలిచి, ఈ చారిత్రాత్మక వేతన ఒప్పందానికి మద్దతు తెలపడం ద్వారా అందరి మన్ననలు పొందుతున్నారన్నారు.ఈ నిర్ణయంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడీసీసీబీ బ్రాంచ్ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో బ్యాంకు అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తామని ప్రతినబూనారు.

# కుంగిన కల్వర్టు ఎమ్మెల్యే తక్షణ స్పందన

**కల్వర్టు మరమ్మత్తులు చేపడుతున్న వైనం -సంతోషం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు**





**రిపబ్లిక్ క్రైమ్,ఏప్రిల్ 18,శింగనమల / అనంతపురం**
తరిమెల నుంచి కల్లూరు మెయిన్ రోడ్డుపై ఉన్న కల్వర్టు శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా కుంగిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ ఘటన కారణంగా తరిమెల, నిదనవాడ, రాచేపల్లి, చింతమేకలపల్లి, సలకం చెరువు గ్రామాలకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా అత్యవసర సేవలైన 108 అంబులెన్స్ సర్వీసులు కూడా ఈ మార్గంలో ప్రయాణించడానికి కష్టతరంగా మారింది.

**మరమ్మతుల అవసరమైతే తక్షణమే పూర్తి చేయాలి**
ఈ విషయాన్ని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే శ్రీ బండారు శ్రావణి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని కల్వర్టు మరమ్మత్తు పనులను ఆగమేఘాల మీద పూర్తి చేశారు.ప్రస్తుతం కల్వర్ట్ మరమ్మతులు పూర్తి అవ్వడంతో, వాహన రాకపోకలను సాధారణ స్థితికి వచ్చాయి,అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా మరమ్మతుల అవసరమైతే తక్షణమే పూర్తి చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన సూచనలు చేశారు.ఎమ్మెల్యే తక్షణ స్పందనపై స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# గ్రామాల్లో నీటి నిల్వలు పెంచాలి

**జలధారలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**







**అనంతపురం, ఏప్రిల్ 18,(రిపబ్లిక్ న్యూస్):**
పెద్దవడుగురు మండల కేంద్రంలో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించగా, ఇందులో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఆరె కటిక వెల్ఫేర్ చైర్మన్ హరికృష్ణరావు, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, తదితరులు పాల్గొన్నారు. ఈనెల జలధార - జలహారతి థీమ్ తో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఇందులోభాగంగా ముందుగా మండల కేంద్రంలోని సచివాలయం వద్ద వేసవి నేపథ్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పెద్దవంక వద్ద జలధార - జలహారతి కార్యమాన్ని భూమి పూజ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించడం జరిగింది. తదనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఇంకుడుగుంతకు భూమి పూజ చేసి, అక్కడే ఏర్పాటు చేసిన రూట్ ఆఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న జెసి.దివాకర్ ఫంక్షన్ హాల్ ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

**ట్యాంకులు,కాలువలను శుభ్రంగా ఉంచుకోవాలి**
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనకు తాగడానికి, సాగుకు నీరు అత్యంత ముఖ్యమన్నారు. గ్రామాల్లో నీటి నిల్వలు పెంచాలన్నారు. జలధారలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. యాడికి మండలానికి సీఎం రావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశం ప్రకారం, మన గ్రామంలో కురిసిన ప్రతి వర్షపు చుక్కను గ్రామంలోనే భూమిలోకి ఇంకేలా చూడాలన్నారు. నీటిని నిల్వ చేసేందుకు ట్యాంకులు, కుంటలు , కాలువలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు. తక్కువ నీటితో (పిఎండిఎస్ పద్ధతి) పంటసాగు చేయవచ్చని, జిల్లాలో సుమారు 3 లక్షల హెక్టార్ల కంటే ఎక్కువ పంట వర్షంపైనే ఆధారపడి ఉంటుందని, పిఎండిఎస్ ద్వారా విత్తనాలకు జీవామృతం, ఘన జీవామృతంతో కోటింగ్ ఇచ్చి నాటడం ద్వారా తక్కువ వర్షపాతంతో కూడా పంటలు పండుతాయన్నారు. హాఫ్ మూన్ మోడల్ పద్ధతి ద్వారా తక్కువ నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చన్నారు. జలధార కింద 100 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేశామని, మన దగ్గర పడిన వర్షం నీటిని వీలయినంత వరకు నిల్వ పెంచాలని, వాటర్ కన్జర్వేషన్ వర్క్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. బత్తాయి, దానిమ్మ వంటి ఉద్యానవన పంటలు పండించే రైతులు ఏపిఎంఐపి ద్వారా ప్రయోజనం పొందవచ్చని, మైక్రో ఇరిగేషన్ పద్ధతులను పాటించే రైతులకు 90 శాతం సబ్సిడీ పొందే అవకాశం ఉందన్నారు. జిల్లాలో గత ఐదారు రోజుల నుండి పోషణ్ పక్వాడ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీని ద్వారా ప్రతి మహిళకు మరియు చిన్న పిల్లలకు సరైన పోషకాహారం అందేలా చూడాలని పేర్కొన్నారు. రాబోయే 10-15 రోజుల్లో అంగన్‌వాడీ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పోషకాహారంపై అవగాహన కల్పించాలని కోరారు. కేవలం పేదరికం వల్లనే కాకుండా, ఆర్థికంగా బాగున్న కుటుంబాల్లో కూడా పిల్లలు జంక్ ఫుడ్ (లేస్ వంటివి) తినడం వల్ల సరైన పోషకాహారం అందడం లేదని, కాబట్టి ప్రతి ఇంట్లో పిల్లల ఆరోగ్యంపై అవగాహన ఉండాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తు మరియు బరువును 10వ తేదీ లోపు నమోదు చేయాలని, ఇందులో ఎటువంటి తప్పులు ఉండకూడదని, డేటాను తప్పుగా నమోదు చేసిన వారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, పిల్లల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది, ఐసిడిఎస్ మరియు ఇతర శాఖలన్నీ కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. జలధార, జలహారతి వంటి కార్యక్రమాల్లో రైతులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరూ భాగస్వాములు కావాలన్నారు.

**చెరువుల్లో కంపలు, పూడిక తొలగించేందుకు చర్యలు**
ఆరె కటిక వెల్ఫేర్ చైర్మన్ హరికృష్ణరావు మాట్లాడుతూ పీఎం నరేంద్రమోదీ వికసిత భారత్, సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా జలధార - జలహారతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. డిపిఓ నాగరాజునాయుడు మాట్లాడుతూ భూగర్భజలాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, నీటి సంరక్షణ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. డ్వామా పిడి సలీమ్ భాష మాట్లాడుతూ సీఎం తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండలంలో జలధార కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఉన్న వనరులను అన్నింటినీ, వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు అన్ని గ్రామాల్లో పనులు గుర్తిస్తున్నామన్నారు. కుంటలు, చెరువుల్లో కంపలు, పూడిక తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని, సప్లయ్ చానల్స్ శుభ్రం చేసుకోవాలన్నారు. ఉపాధిహామీ పథకంలో మనమందరం భాగస్వాములై వేజ్ జనరేట్ చేయాలన్నారు. పనుల గుర్తింపు ప్రణాళిక జరుగుతోందని, సమగ్రంగా ప్రణాళిక రూపొందించాలని, మంజూరు తీసుకుని 80 రోజుల పాటు పనులన్నీ పూర్తి చేయాలన్నారు. పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చివరగా నీటి సంరక్షణకు కట్టుబడి ఉంటానని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ శశిరేఖ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రాజారెడ్డి, ఎంపిపి శ్రీదేవి, తహసీల్దార్ ఉషారాణి, ఎంపిడిఓ, ఏపిడి, సిడిపిఓ, నాయకులు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# బాలసదనాల్లో చిన్నారుల ఆరోగ్య పరీక్షలు

**మిషన్ వాత్సల్య కింద సమగ్ర స్క్రీనింగ్**






**అనంతపురం వైద్యం, ఏప్రిల్ 18,(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలోని బాలసదనం, శిశుగృహాల్లో నివసిస్తున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటూ మిషన్ వాత్సల్య కింద శనివారం సమగ్ర స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కేడీఈఐసీ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లాలోని పలు బాలసదనాలు, శిశుగృహాలను సందర్శించిన డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డీఈఐసీ) బృందం అక్కడి చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను సమగ్రంగా పరిశీలించింది. మొత్తం 21 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి శారీరక, మానసిక అభివృద్ధి అంశాలను అంచనా వేశారు.
ఇన్‌చార్జ్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, ఆర్‌బీఎస్‌కే కార్యక్రమ అధికారి డాక్టర్ ఎస్.బి. విష్ణుమూర్తి పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. స్క్రీనింగ్‌లో గుర్తించిన ఆరోగ్య, అభివృద్ధి సమస్యలున్న చిన్నారులను తదుపరి చికిత్స కోసం డీఈఐసీ ఓపీ నెం. 99కి సూచించారు.కార్యక్రమంలో డీఈఐసీ మేనేజర్ డి. రజిత, శిశువైద్య నిపుణులు డాక్టర్ సాజియా, దంత వైద్య నిపుణులు డాక్టర్ ముత్యాలమ్మ, మానసిక నిపుణులు సుందరరావు సిరిగిరి, శ్రవణ నిపుణులు పి. గీత, ప్రత్యేక విద్యా ఉపాధ్యాయురాలు టి. చంద్రకళ, ఫిజియోథెరపిస్ట్ ఎస్. దరీషా, సామాజిక కార్యకర్త పి. రాజేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ ఎం. సురక్షిత, సిబ్బంది నర్సులు ఎం. దివ్య, మౌనిక పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి బాలల సంరక్షణ అధికారి మల్లికార్జునతో పాటు బాలసదనం, శిశు గృహ సిబ్బంది సహకారం అందించారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No./2023/87888
ఆదివారం 19 ఏప్రిల్ 2026

## కేఎంసీలో ఎడ్-మెడ్ ఏఐ హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ ముమ్మరం

**వైద్య విద్యార్థులు, అధ్యాపకులకు ఆధునాతన నైపుణ్యాల పెంపు**

**- ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పైలట్ ప్రాజెక్టు విజయవంతం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 18)**
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వైద్య విద్యలో కీలక మార్పులకు దారి తీసే "ఎడ్-మెడ్ ఏఐ హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్" కార్యక్రమం కర్నూలు మెడికల్ కాలేజీలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణ ద్వారా వైద్య విద్యార్థులు అధునాతన మెళకువలు నేర్చుకోవడంతో పాటు అధ్యాపకుల బోధనా నైపుణ్యాలు మెరుగుపడతాయని కేఎంసీ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ పేర్కొన్నారు.
డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పైలెట్ ప్రాజెక్టుకు కర్నూలు మెడికల్ కాలేజ్ ఎంపిక కావడం విశేషం. గత నాలుగు రోజులుగా కాలేజీలోని 19 విభాగాల హెచ్ఓడీలు, అసోసియేట్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు విస్తృత శిక్షణ ఇవ్వడమే కాకుండా, అందరికీ వ్యక్తిగత లాగిన్లు కూడా అందించారు. ఇక వైద్య విద్యలో భాగంగా చదువుతున్న మూడు సంవత్సరాల విద్యార్థులకు కూడా పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చి, వారికి అవసరమైన డిజిటల్ యాక్సెస్ కల్పించారు. శిక్షణ ముగిసిన అనంతరం బృందం ప్రిన్సిపల్‌ను కలిసి కార్యక్రమ పురోగతిని వివరించింది. ఈ సందర్భంగా అన్ని విభాగాలను సమగ్రంగా కవర్ చేస్తూ శిక్షణ విజయవంతంగా నిర్వహించిన బృందాన్ని ప్రిన్సిపల్ అభినందించారు. ఎడ్-మెడ్ ఏఐ రూపకర్త, కేఎంసీ పూర్వ విద్యార్థి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రిన్సిపల్ మార్గదర్శకత్వం, వైస్ ప్రిన్సిపల్ డా. సింధియా శుభప్రద సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. అన్ని విభాగాల అధిపతులు, సిబ్బంది అందించిన సహకారం వల్లే ఈ శిక్షణ సాఫీగా సాగిందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా బోధన విధానాలు మరింత ఆధునాతనంగా మారి, విద్యార్థుల నిరంతర అభ్యాసానికి తోడ్పడుతుందని ఆయన వివరించారు. ఎడ్-మెడ్ ఏఐ బృందంలో అఖిల్, కేనా కేశవాణి, మౌనీక, పవన్, అనిమేష్ సభ్యులుగా పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా విస్తరించాలి

**కేంద్రంపై డీసీసీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు బోయ డిమాండ్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 18)**
దళితుల రిజర్వేషన్ హక్కులను మత మార్పిడి ఆధారంగా తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ స్పష్టం చేశారు. శనివారం కర్నూలులోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కళా వెంకట్రావు భవనంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్‌సి బజారన్న అధ్యక్షతన, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో "దళిత క్రైస్తవుల రిజర్వేషన్" అంశంపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ, దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా కోల్పోతారని సుప్రీంకోర్టు చేసిన తాజా వ్యాఖ్యలు/తీర్పును తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 17, 25లు సమానత్వం, వివక్ష నిషేధం, అంటరానితనం రద్దు, మత స్వేచ్ఛలను హామీ ఇస్తున్నాయని గుర్తు చేశారు. 1950 రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా ఎస్సీ హోదాను మతానికి పరిమితం చేయడం అన్యాయమని, సిక్కులు (1956), బౌద్ధులు (1990) వరకు విస్తరించినప్పటికీ క్రైస్తవులు, ముస్లింలను వెలివేయడం సమానత్వానికి విరుద్ధమని పేర్కొన్నారు. రంగనాథ మిశ్రా కమిషన్ కూడా దళితులపై సామాజిక వివక్ష మతంతో సంబంధం లేకుండా కొనసాగుతుందని స్పష్టం చేసిందని తెలిపారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించి, మత పరిమితులను తొలగించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు సన్మానం

**జిల్లాలోని గుత్తి ఏపీ మోడల్ స్కూల్ మొదటి స్థానం.**



**గుత్తి ఏప్రిల్ 18( రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి ఏపీ మోడల్ స్కూల్ విద్య కమిటీ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఇంటర్‌మీడియట్ పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ భూమిక రెడ్డి,చందు, నహోన్,గులదేఫ్, అఖిల, హరిత, హర్షవర్ధన్, సన్మానించారు. విద్యా కమిటీ చైర్మన్ పవన్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రవేట్ కళాశాలకు దీటుగా ఏపీ మోడల్ స్కూల్ జిల్లాలోని గుత్తి మోడల్ స్కూల్ మొదటి స్థానం ఉందని తెలిపారు విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం ఎంతో ఆనందకరమని, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ఉన్నత లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల బోధనలు విని తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 18 (రిపబ్లిక్ న్యూస్):**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిసరాల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలను స్వయంగా పరిశీలించి, సిబ్బందితో కలిసి శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయాలు, ప్రజా ప్రదేశాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెత్తను తడి, పొడి విధంగా వేరు చేసి పారవేయడం అలవాటు చేసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తదుపరి, కలెక్టరేట్ ఆవరణలో అధికారులు, సిబ్బందితో కలిసి "స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, పరిపాలన అధికారి శుభాకర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతకు పోలీసుల కర్తవ్యబద్ధ చర్యలు

**మూడో శనివారం జిల్లా వ్యాప్తంగా శుభ్రత కార్యక్రమాలు - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యానికి పోలీసుల సహకారం**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 18)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా పోలీసు శాఖ విస్తృతంగా స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మూడో శనివారం సందర్భంగా ఈ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చేపట్టారు.
ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది తమ తమ పోలీస్ స్టేషన్లు, కార్యాలయాల పరిసరాలను శుభ్రపరిచారు. చెత్తాచెదారాలను తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించడం, ప్రాంగణాలను పరిశుభ్రంగా మార్చడం వంటి చర్యలు చేపట్టారు.
స్వచ్ఛతతోనే ఆరోగ్యం సాధ్యమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పోలీసు అధికారులు ప్రజలకు సూచించారు. సమాజంలో పరిశుభ్రతపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు సహా పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రమదానం చేస్తూ ప్రజలకు ఆదర్శంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని గ్రామ పరిశుభ్రత, నీటి సంరక్షణపై అవగాహన**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 18)**
కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కలిసి ఆయన స్వయంగా శ్రమదానం చేస్తూ పూడికను తొలగించారు. ప్రజాప్రతినిధిగా కాకుండా సాధారణ కార్మికుడిలా పని చేస్తూ గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.
గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీటి ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎమ్మెల్యే, ఉపాధి హామీ కూలీల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నీటి సంరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ప్రతి నీటి చుక్క విలువైనదని ఆయన అన్నారు. వర్షపు నీటిని సేకరించడం, వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం, చెట్లు నాటడం ద్వారా నీటి నిల్వలను పెంచాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో, మండల అధికారులు, గార్గేయపురం గ్రామ టీడీపీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జలధార జలహారతి



**గుత్తి ఏప్రిల్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గుత్తి మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ఆధ్వర్యంలో జలధార - జల హారతి కార్యక్రమంలో గుత్తి పట్టణం యందు స్థానిక గాంధీ సర్కిల్ కూడలి నుండి రాజీవ్ సర్కిల్ వరకు నీటి వినియోగం, నీటి వనరులు సంరక్షణ, ఎండకాలపు తీవ్రత పై తీసుకోవలసిన జాగ్రత్తలు, తడిచెత్త, పొడిచెత్త, ప్రమాదపు చెత్త వేరుచుట, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధము పై పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ హేమచంద్ర కుమార్ , మేనేజర్ రాంబాబు , శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా , ఏ.ఈ గోవిందప్ప , మెప్మా టి.ఎం. సి చంద్ర శేఖర్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది,కళాకారులు నాగేశ్వర రావు, మున్సిపల్ వర్కర్స్ మరియు మెప్మా ఆర్.పి లు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**ఎమ్మిగనూరు, ఏప్రిల్, 18,(రిపబ్లిక్ న్యూస్ ):**
ఎమ్మిగనూరు నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే డాక్టర్ బి.వి.జయ నాగేశ్వర రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా మా హృదయపూర్వక ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఎమ్మిగనూరు వివిధ దళిత సంఘాల నాయకులు తెలిపారు.

## జనసేన పార్టీ లోకి వీర మహిళలు చేరిక



**(గుంతకల్ ఏప్రిల్ 18 రిపబ్లిక్ న్యూస్ )**
జనసేన అనంతపురము ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ సమక్షంలో గుంతకల్ నియోజకవర్గ ఇంచార్జ్ వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో చేరిక...
అనంతపురము సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయంలో గుంతకల్ నియోజకవర్గం, గుత్తి ఎం.రాజేశ్వరి తో పాటు పలువురికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ మరియు వాసగిరి మణికంఠ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం...జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌బి ఆశయాలు.. కూటమి ప్రభుత్వ విధానాలు.. ఉపముఖ్యమంత్రి పనితీరును ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలి...జనసేనలో క్రమశిక్షణకే మొదటి ప్రాధాన్యత....ప్రోటోకాల్ ప్రాధాన్యతను గుర్తించి పాటిద్దాం. నూతనంగా పార్టీలోకి చేరిన మహిళలకు టి.సి.వరుణ్ పిలుపు...అన్నివేళలా మీకు అందుబాటులో ఉంటామని భరోసా. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గుత్తి పట్టణ, మండల నాయకులు, అనంతపురం నగర అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, నాయకులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడ పిల్లలకు జంక్ ఫుడ్ వద్దు పౌష్టికాహారం ముద్దు





**ఎమ్మిగనూరు, ఏప్రిల్, 18(,రిపబ్లిక్ న్యూస్ ):**
ఎమ్మిగనూరు మండల పరిధిలో నక్కల మిట్ట గ్రామంలో అంగనవాడి కేంద్రంలో 8వ పోషణ్ పక్వాడ ఐ సి డి సి సూపర్వైజర్ నీలమ్మ ఆధ్వర్యంలో నక్కల మిట్ట అంగన్వాడి కేంద్రంలో జరిగిన సూపర్వైజర్ నిలమ్మ మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్య విషయాల పై అవగాహన కల్పించారు పిల్లలకు కురెకురెలు చిప్స్ గాని గోబి వంటి జంక్ ఫుడ్స్ పదార్థాలు ఇవ్వకూడదని ఐసిడిసి సూపర్వైజర్ నీలమ్మ తెలిపారు ఇంట్లో తయారుచేసిన పదార్థాలని పౌష్టిక ఆహారం పాలు గ్రుడ్లు తీసుకోవాలి ఆమె తెలియజేశారు పిల్లల శారీరక ఎదుగుదలపై చెడు ప్రభావము చూపుతుందని పిల్లలకు తల్లిదండ్రులు ఎక్కువ మొబైల్ కూడా ఇవ్వకూడదని మానసికంగా గురి అవుతున్నారని ఐసిడిసి సూపర్వైజర్ తెలిపారు అలాగునని డోర్ టు డోర్ విజిట్ కూడా చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త పద్మ ఆయా గ్రామంలో ఉన్నటువంటి పిల్లల తల్లులు పాల్గొన్నారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఓర్వకల్లు మండల నాయకులు




**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 18,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్సీపి అనుబంధ విభాగాలలో ఓర్వకల్లు మండల రాజ సెల్ అధ్యక్షులుగా హుసేనాపురం గ్రామానికి చెందిన బొగ్గుల రంగన్న,మరియు ఓర్వకల్లు మండల రాు సెల్ అధ్యక్షులుగా గుడుంబాయి తాండ గ్రామానికి చెందిన యం. మద్దిలేటి నాయక్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ని మరియు యువనాయకుడు వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు, అనుబంధ విభాగాల వివిధ హోదాల్లో ఉన్నవారు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సంఘ సేవ జీవిత కాల సామాజిక బాధ్యత: డాక్టర్ రవి కృష్ణ

### . నేషనల్ కంప్యూటర్స్ లో విద్యార్థి వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

### . పాతిక సంవత్సరాలుగా నేషనల్ కంప్యూటర్స్ విద్యా సేవలు ప్రశంసనీయం: డాక్టర్ రవి కృష్ణ

**ననంద్యాల ఏప్రిల్ 18 (రిపబ్లిక్ న్యూస్) :**
నేషనల్ కంప్యూటర్స్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు.

నేషనల్ కంప్యూటర్స్ వ్యవస్థాపక చైర్మన్ శ్రీరామ గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని" వ్యక్తిగత విజయం- సామాజిక బాధ్యత"అన్న అంశంపై ప్రసంగించారు.

ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని, ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం చక్కటి ప్రణాళిక రూపొందించుకుని, ప్రణాళిక అమలు చేసి విజయాన్ని అందుకోవాలనే బలీయమైన ఆకాంక్షతో,అకుంఠిత దీక్షతో, సంకల్ప బలంతో, అంకిత భావంతో, క్రమశిక్షణతో, సమయపాలనతో, కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ అనుకున్నది సాధించే దిశలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమిస్తూ,నిరంతర కృషి చేయాలని అన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అని కష్టపడే



తత్వం ఉన్నవారు తప్పకుండా విజయాలు సాధిస్తారని. వారు సాధించే వ్యక్తిగత విజయం కేవలం తమకు సంపదలు సమకూర్చే విజయంగా మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడే విజయంగా మారినప్పుడే ఆ విజయానికి సార్ధకత లభిస్తుందని అన్నారు. సహాయ పడే తత్వం,అందరూ బాగుండాలనే దృక్పథం కలిగి ఉండాలని, సంఘ సేవ అనేది ఒకరోజు మాత్రం చేసే కార్యక్రమం కాదని అది జీవితకాల సామాజిక బాధ్యత అని అన్నారు. నేషనల్ కంప్యూటర్స్ చైర్మన్ గురుమూర్తి, సీఈవో షణ్ముఖ శ్రీనివాస్ మాట్లాడుతూ నేషనల్ కంప్యూటర్స్ పట్టణంలో ఉన్న నాలుగు కేంద్రాలలో గత పాతిక సంవత్సరాలుగా దాదాపు 50 వేల మందికి కంప్యూటర్ విద్యలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. లాభాపేక్షతో కాకుండా, విద్యార్థులకు చక్కటి కంప్యూటర్ విజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులలో సామాజిక చైతన్యం కలిగించాలనే ఉద్దేశంతో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల నిర్వహణలో భాగంగా డాక్టర్ రవి కృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులలో మంచి స్ఫూర్తిని కలిగించారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణను నేషనల్ కంప్యూటర్స్ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కంప్యూటర్స్ చైర్మన్ గురుమూర్తి, మేనేజింగ్ డైరెక్టర్ గీత, సీఈవో షణ్ముఖ శ్రీనివాసులతోపాటు శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం మరియు వడదెబ్బ పై అవగాహన సిహెచ్ఓ కే. వెంకటేశ్వర్లు




**చిప్పగిరి ,ఏప్రిల్ ,18, (రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం తిమ్మాపురం గ్రామంలో శనివారం యూనివర్సల్ ఇమ్యునైజేషన్ అవగాహన కార్యక్రమం పి హెచ్ సి చిప్పగిరి సిహెచ్ఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు సిహెచ్ఓ మాట్లాడుతూ గ్రామంలో టీకా వివరాలను ధ్రువీకరించా మని గర్భిణీలు మరియు ఆరు ఏళ్ల లోపు పిల్లలకు టీకా వివరాలు నమోదు చేశామని తెలిపారు, అనంతరం గ్రామ ప్రజలతో వడదెబ్బ అవగాహన కార్యక్రమం పై తీవ్రమైన శరీర వేడి, చెమట పట్టకపోవడం, లేదా విపరీతమైన చెమట ,చర్మం ఎర్ర బడడం నాడీ వ్యవస్థలో గందరగోళంగా ఉంటుందని ,విపరీతమైన తలనొప్పి వాంతులు వస్తుంటాయని, అందుకని ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో బయటకు వెళ్లడం తగ్గించాలని, మజ్జిగ, కొబ్బరి నీళ్ళు, నిమ్మరసం, వంటివి ఎక్కువగా తీసుకోవాలని, కాటన్ దుస్తులు, లేత రంగు, దుస్తులు వాడాలని, వృద్ధులు మరియు గర్భిణీలు విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు ,ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జయమ్మ, హెచ్ఎం, ఆశా వర్కర్, తదితరులు పాల్గొన్నారు.

## కుందనగుర్తి గ్రామ శివార్ల లో పేకాటరాయుళ్లు అరెస్ట్



**చిప్పగిరి, ఏప్రిల్, 18,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం కుందనగుర్తి గ్రామ శివార్లలో పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు,శనివారం చిప్పగిరి ఎస్ఐ సి.వెంకట నరసింహులు , సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేశారు, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం సమయంలో గ్రామ శివార్లలో గుంటుపల్లి మల్లన్న పొలంలో కొందరు వ్యక్తులు బహిరంగంగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకే మా సిబ్బందితో కలిసి ఆ ప్రదేశంలో ఆకస్మిక దాడులు నిర్వహించామని ఈ దాడుల్లో 6050 రూపాయలు స్వాధీనం చేసుకున్నామని, ఆరుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

## పాలీసెట్ పరీక్షకు కర్నూలులో పకడ్బందీ ఏర్పాట్లు

### 21 కేంద్రాల్లో 6,904 మంది విద్యార్థులు హాజరు రవాణా, భద్రత, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ డా. ఏ.సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 18)**ఏప్రిల్ 25న నిర్వహించనున్న పాలిటెక్నిక్ (పాలీసెట్) ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన కలెక్టర్, పరీక్ష ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 21 పరీక్షా కేంద్రాల్లో 6,904 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ఒక సీనియర్ నోడల్ అధికారి నియామకం జరిగిందన్నారు.పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేందుకు అవసరమైన ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.ప్రతి పరీక్షా కేంద్రంలో మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, త్రాగునీరు మరియు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య మరియు సంబంధిత శాఖలకు ఆదేశించారు.పరీక్షా పత్రాల రవాణా, భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 144 అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే పరీక్ష సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలు మరియు ఇతర వ్యాపారాలను మూసివేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, విద్యుత్, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు స్వయం ఉపాధి యూనిట్లు వేగవంతం చేయాలి: కలెక్టర్ ఆదేశం

### "ఒక కుటుంబంఒక పారిశ్రామికవేత్త" లక్ష్యంతో ఎంఎస్ఎంఈ ల ప్రోత్సాహం 200 పీఎంఎఫ్ఎంఈ యూనిట్ల స్థాపనకు చర్యలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 18)**
జిల్లాలో మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు.
శనివారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్డిఏ, ఏపీఎంఐపి, మెప్మా, పరిశ్రమలు, హార్టికల్చర్ మరియు బ్యాంకు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా లక్ష్యబద్ధంగా యూనిట్లను ఏర్పాటు చేయాలని సూచించారు."ఒక కుటుంబంఒక పారిశ్రామికవేత్త" కార్యక్రమం కింద ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే దిశగా చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలకు దిశానిర్దేశం చేశారు.ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం కింద జిల్లాకు కేటాయించిన 200 యూనిట్లను త్వరితగతిన



ఏర్పాటు చేయాలని, దీనికి డిఆర్డిఏ, మెప్మా, ఫుడ్ ప్రాసెసింగ్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న యూనిట్లను కూడా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.
పీఎంఈజీపీ పథకం కింద మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి యూనిట్లు స్థాపించేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖకు సూచించారు. అలాగే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా సర్క్యులర్ ఎకానమీ కింద వ్యర్థాలను పునర్వినియోగం చేసే 200 యూనిట్లను ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.
వ్యవసాయం, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖలతో సమన్వయం చేసుకుని పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు వంటి జీవనోపాధి కార్యకలాపాలకు మహిళలకు రుణాలు అందించాలని పేర్కొన్నారు.
ఇక స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజీ లక్ష్యాలను గత ఏడాది సాధించినట్లే ఈ సంవత్సరం కూడా పూర్తి చేయాలని, మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం యూనిట్లను స్థాపించాలని సూచించారు. స్త్రీ నిధి, ఉన్నతి పథకాల ద్వారా కూడా మహిళలకు రుణాలు అందించి ఉపాధి అవకాశాలు పెంచాలని అన్నారు.
సమావేశంలో డిఆర్డిఏ పీడీ రమణారెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాసులు, ఫుడ్ ప్రాసెసింగ్ ఈడీ, హార్టికల్చర్ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, లీడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెరువుల్లో నీటి సాంద్రత, శుభ్రత పెంచే దిశగా ముందడుగు,

### కూడా చైర్మన్ రూపానంద రెడ్డి.

**ఓబులవారిపల్లి ఏప్రిల్ 18 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చెరువుల్లో నీటి సాంద్రత మరియు శుభ్రత ను పెంచే దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందని కూడా చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుముక్కా రూపానంద రెడ్డి అన్నారు, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఓబులవారిపల్లె మండలం లోని పెద్దఓరం పాడు పంచాయతీలోని చెరువును రూపానాథరెడ్డి తనిఖీ చేయడం జరిగినది ఈ సందర్భంగా రూపాయనాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం అభివృద్ధికై నియోజకవర్గం లోని చెరువులను తనిఖీ చేసి చెరువుల్లో నీటి సాంద్రతను పెంచేదిశగా మరియు చెరువులను శుభ్రముగా ఉంచేందుకు రైతుల భాగస్వామ్యంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు చెరువులలో పూడిక తీయించడం వల్ల నీటి సాంద్రత పెంచవచ్చని చెరువుల పరిసరాల్లోని పీచు మొక్కలు, చెట్లు తొలగించి చెరువును శుభ్రంగా ఉంచడం వలన రైతుల పంట పొలాలకు శుభ్రమైన నీటిని పంపిణీ చేయవచ్చని అన్నారు, ఈ కార్యక్రమాన్ని నిర్వహణకు రైతులు



ముందడుగు వేయవలసి ఉంటుందన్నారు నీటిపారుదల శాఖ అధికారులతో సంప్రదించి నియోజకవర్గంలో ఉన్న చెరువుల స్థితిగతులను తెలుసుకొని తగు చర్యలు రైతుల కోసం కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు,
చెరువు పరిసరాలను పరిశీలించిన ఆయన, నీటి వనరుల సంరక్షణ, శుభ్రత మరియు పునరుద్ధరణపై అధికారులకు ముఖ్య సూచనలు చేశారు. చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాలు పెంపొందడంతో పాటు, రైతులకు నీటి కొరత సమస్యలు తగ్గుతాయని తెలిపారు.
అనంతరం అక్కడి ప్రజలతో సమావేశమైన ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. చెరువుల శుభ్రత, సంరక్షణలో




ప్రజలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో చిన్న ఓరంపాడు కు చెందిన నియోజకవర్గ సీనియర్ యువనేత కావుటూరి గజేంద్రనాయుడు మరియు తెల్లపాటి సుబ్బరాయుడు నాయుడు నీటిపారుదల శాఖ అధికారులు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులు ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో బాల్యవివాహాలు, టీనేజ్ గర్భధారణపై కఠిన చర్యలు

### బాల్యవివాహాలకు లక్ష రూపాయల జరిమానా,

### రెండు సంవత్సరాల జైలు శిక్ష జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి హెచ్చరిక




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 18)**
జిల్లాలో బాల్యవివాహాలు, టీనేజ్ గర్భధారణలను పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె ఈ మేరకు స్పష్టం చేశారు.
జిల్లాలో ఇప్పటికీ బాల్యవివాహాలు, టీనేజ్ గర్భధారణలు నమోదవుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, వీటిపై నిరంతరం నిఘా ఉంచి పూర్తిగా అరికట్టాలని సూచించారు. గ్రామ సచివాలయ మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, ఆశా సిబ్బంది తమ పరిధిలో ఉన్న కౌమారదశ బాలికలు మరియు వారి తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదిస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు. చిన్న వయసులో వివాహం, గర్భధారణ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సామాజిక ఇబ్బందులను వివరించాలని సూచించారు.బాల్యవివాహాలు జరిపితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్యవివాహ నిరోధక చట్టం ప్రకారం లక్ష రూపాయల జరిమానాతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారని తెలిపారు. అదేవిధంగా, నిర్భయ చట్టం కింద కూడా కేసులు నమోదు చేసి, బెయిల్ కూడా రాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లాలోని 361 పాఠశాలల్లో 'ఫ్రెండ్లీ టీచర్'లను నోడల్ అధికారులుగా నియమించి, బాల్యవివాహాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని డీఈవో సుధాకర్‌ను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098ను ప్రదర్శించాలన్నారు. విద్యార్థులతో బాల్యవివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలన్నారు.అబ్బాయిలకు పోక్సో చట్టంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు శాఖకు సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయం అవసరమని తెలిపారు.చిన్న వయసులో గర్భధారణ వల్ల కలిగే ప్రమాదాలను మెడికల్ విద్యార్థుల ద్వారా పాఠశాలల్లో వివరించే కార్యక్రమాలు చేపట్టాలని డీఎంహెచ్వో, జీజీహెచ్ సూపరింటెండెంట్‌లకు సూచించారు. అలాగే కళాజాత బృందాలు, ప్రచార రథాలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఐసిడిఎస్ అధికారులకు ఆదేశించారు.అమ్మాయిలు, అబ్బాయిలకు విడివిడిగా లైంగిక విద్యపై అవగాహన కల్పించే కార్యక్రమాల కోసం జూలైలోపు కార్యాచరణ సిద్ధం చేయాలని సంబంధిత శాఖలకు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# భూగర్భ ఆస్తులకు నష్టం కలవకుండా పటిష్ట చర్యలు

**భూగర్భ తవ్వకాలు జరిపే ముందు సిబిడ్ యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలి**

**రోడ్డు తవ్వకాల విషయంలో ముందస్తు సమాచారం సంబంధిత అధికారులకు అందించాలి**


**---జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విద్యుత్, నీటిపారుదల, టెలికాం), టి ఫైబర్ ,గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ అటవీ ,ఇంట్రా గ్రిడ్ అధికారులతో నుండి భూగర్భ ఆస్తులకు నష్టం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖలకు అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..సిబిడ్ యాప్ ఈ యాప్‌ను భారత ప్రభుత్వం (డోట్ రూపొందించింది. దీని ప్రధాన లక్ష్యం డిగ్గింగ్ (తవ్వకం) సమయంలో భూగర్భ లైన్లు దెబ్బతినకుండా కాపాడటం. తవ్వకం ముందు సమాచారం ఇవ్వడం ఎక్కడ తవ్వకం చేయబోతున్నారో ముందుగా యాప్ లో నమోదు చేయవచ్చు. అని తెలిపారు. భూగర్భ సదుపాయాల వివరాలు తెలుసుకోవడం ద్వారాఆ ప్రాంతంలో ఉన్నఫైబర్ కేబుల్స్,గ్యాస్ పైపులు,నీటి లైన్లు ,వంటి వివరాలు తెలుసుకోవచ్చు అని అన్నారు.
భూగర్భ ఆస్తులకు (పైప్‌లైన్‌లు, కేబుల్స్, పునాదులు) నష్టం కలగకుండా తవ్వకాలు జరపడం చాలా ముఖ్యమని దీనికోసం తవ్వకాలకు ముందే భూగర్భ యుటిలిటీ మ్యాపింగ్ (జీపీర్ వంటి సాంకేతికతతో) ఉపయోగించి, అధికారులు, సంబంధిత సంస్థల అనుమతులు తీసుకోవాలన్నారు. మానవీయ పద్ధతిలో జాగ్రత్తగా తవ్వడం, నిపుణుల పర్యవేక్షణ, మరియు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం తప్పనిసరి. గా వివరించారు. భూగర్భ ఆస్తుల రక్షణకు తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలపై తవ్వకం చేపట్టే ప్రదేశంలో ఉన్న భూగర్భ కేబుల్స్, పైపులైన్ల సమాచారాన్ని (జీపీర్ ఉపయోగించి ముందుగానే గుర్తించాలన్నారు. అనుమతులపై సంబంధిత ప్రభుత్వ శాఖలు (విద్యుత్, నీటిపారుదల, టెలికాం) నుండి అనుమతులు మరియు మ్యాప్‌లను సేకరించుకోవాలని. సూచించారు.
: యంత్రాలను జె సి బి వాడే ముందు, భూగర్భ వస్తువులున్నట్లు అనుమానం ఉన్న చోట చేతితో (మనుషులతో) జాగ్రత్తగా తవ్వాలని సూచించారు.
: నిపుణులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో మాత్రమే ఇటువంటి పనులు జరగాలని
చెప్పారు. అప్రమత్తతలో భాగంగా: తవ్వకం ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.
తవ్వకాలు జరిపేటప్పుడు చట్టపరమైన నిబంధనలను పాటించడం, ప్రజల భద్రతను (ప్రభుత్వ ఆస్తులతో సహా) కాపాడడం మన కర్తవ్యం అని వివరించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి పి వో యాదయ్య, జిల్లా అటవీ అధికారి జోజీ ,.ఈ.డి.యం సందీప్ టి ఫైబర్ మేనేజర్ ఈశ్వర్, టి ఫైబర్ డి ఈ అవినాష్, టి ఫైబర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామ్, మిషన్ భగీరథ అధికారి సంపత్, గ్రిడ్ అధికారి నాగభూషణం, ఈ ఈ పి ఆర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన అందోల్ మండల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్

**ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ భవన నిర్మాణం కొరకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ**



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 18 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ జోగిపేట పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసినటువంటి మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆందోల్ మండల్ ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తమకంటూ ఫోటోగ్రాఫర్ల సంఘ భవనం లేదని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వడం జరిగింది. అలాగే ఫోటోగ్రాఫర్ల ఐడి కార్డులను కూడా మంత్రిగారి చేతుల మీదుగా ఓపెన్ చేసి ప్రతి ఫోటోగ్రాఫర్ మెడలో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందోల్ మండల్ ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.ద

# నెంబర్ వన్ స్కామ్ చీటర్ చెవుల రామచందర్

**డివైన్ ఇన్ఫ్రా (పుడమి)పేరుతో ప్రజలను మోసం చేసి 200 కోట్ల రూపాయలకు పడగలెత్తిన రామచందర్**

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 18 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



సంగారెడ్డి జిల్లా రేగోడ్ మండల్ పోచారం అనే గ్రామంలో చెవుల రామచందర్ తండ్రి అమృతయ్య అనే వ్యక్తి డివైన్ ఇన్ఫ్రా (పుడమి) వెంచర్ పెట్టి అందులో ఇన్వెస్టర్స్ ని సుమారు 2500 మంది జమ చేసి వాళ్ల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశాడు. ఒక లక్ష ఇన్వెస్ట్ చేస్తే 2 లక్షలు వస్తాయని 5 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే 10 లక్షలు వస్తాయని నమ్మించి సుమారు 2500 మంది దగ్గర 200 కోట్లు వసూలు చేసి పరారీలో ఉన్నాడు. ఈ డబ్బులు తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద మరియు బినామీ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించి నెలకో ఇల్లు మారుస్తూ రోజుకు కారు మారుస్తూ ఒంటిడనిండా బంగారం వేసుకొని జల్సాలు చేస్తూ ఎవరికీ దొరకకుండా తిరుగుతున్నాడు. నల్లవాగు గ్రామం తనతోపాటు చదువుకున్న క్లాస్మేట్స్ సీనియర్ మరియు జూనియర్ స్నేహితులను కూడా నమ్మించి డబ్బులు వసూలు చేసాడు. తనకు అనుకూలంగా ఉన్నటువంటి గ్రామస్తులతో కలిసి అప్పు కావాల్సిన వాళ్లకు మిత్తి రూపంలో డబ్బులు ఇస్తున్నాడని తెలుస్తుంది. అని గ్రామస్తులు అనడం గమనార్హం కొంతమంది గ్రామస్తులు అతనికి సహాయం చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే ఈ డబ్బులతో కొత్త కార్లు జెసిబిలు టిప్పర్లు కొంటున్నాడని వార్తలు వినిపి స్తున్నాయి.

# "ఇంటికి చేరాలి" అనే షార్ట్ ఫిల్మ్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు




**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు యువతలో రహదారి భద్రతపై సరైన అవగాహన కల్పించడం లక్ష్యంగా, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "99 రోజుల కార్యక్రమం సురక్షిత ప్రయాణం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ౹ాతీశీయవష్ ాాదీజ 3.0 కింద రూపొందించిన "ఇంటికి చేరాలిడ" అనే షార్ట్ ఫిల్మ్‌ను ఈ రోజు జిల్లా ఎస్పీ గారు ప్రారంభించారు.
ఈ షార్ట్ ఫిల్మ్ ద్వారా జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా ఎస్పీ గారు ప్రజలకు ముఖ్యంగా యువతకు ఒక స్పష్టమైన సందేశాన్ని అందించారు
హెల్మెట్ ధరించడం ఒక ఎంపిక కాదు
అది ప్రాణ రక్షణకు అవసరం.
ప్రస్తుతం చాలా మంది యువత ట్రాఫిక్ నియమాలను నిర్లక్ష్యం చేస్తూ, పోలీస్ విధించే జరిమానాలను ప్రతికూలంగా భావిస్తున్నారు. అయితే, ఈ చిత్రం ద్వారా పోలీసులు విధించే జరిమానాలు శిక్ష కోసం కాకుండా, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తీసుకునే రక్షణ చర్యలేనని స్పష్టంగా తెలియజేయబడింది.
ఈ వీడియో ముఖ్యంగా యువత ఆలోచన విధానంలో మార్పు తీసుకురావడం లక్ష్యంగా రూపొందించబడింది. ఒక చిన్న నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారి తీస్తుందని, హెల్మెట్ ధరించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని ఈ చిత్రం బలంగా తెలియజేస్తుంది.
ఈ షార్ట్ ఫిల్మ్‌లో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (ఔణజఔ) సిబ్బంది మరియు ఉమ్మడి జిల్లా చీ 6 స్టాఫ్ రిపోర్టర్ మధు స్వయంగా నటించి, సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు. కాన్సెప్ట్, స్క్రిప్ట్, ఎడిటింగ్ కూరపాటి సునీత రాకేష్ గారు చేయడం జరిగింది.
జిల్లా ప్రజలందరూ, ముఖ్యంగా యువత, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి హెల్మెట్ ధరించడం ద్వారా సురక్షితంగా ఇంటికి చేరాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది

# ఒక కేసు విషయంలో పోలీస్ స్టేషన్ కు పిలిపించి నాపై సీఐ దాడి చేశాడని ఆత్మకూరు డిఎస్పి కి ఫిర్యాదు చేసిన సోషల్ వర్కర్ కే.నాగరాజు






**పాములపాడు ఏప్రిల్-18 రిపబ్లిక్ న్యూస్:-**ఓ కేసు నిమిత్తం పాములపాడు స్టేషన్ కు నన్ను పిలిపించగా నాకు 41 కింద నోటీసులు ఇచ్చి పిలవ వలసిందిగా కోరగా నాపై రూరల్ సిఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి దాడి చేశాడని సోషల్ వర్కర్ కలబండి నాగరాజు డిఎస్పి- ,, ఆర్.రామాంజీ నాయక్ ఫిర్యాదు చేశారు. బాధితుడు సోషల్ వర్కర్ కలబండి.నాగరాజు మాట్లాడుతూ ఒక కేసు నిమిత్తం నోటీసులు తీసుకోవాలని పాములపాడు పోలీస్ స్టేషన్ కు పిలిపించి నాపై దాడి చేశారని తెలిపారు. సీఐ దాడి చేయడంతో శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది ఉండటంతో కుటుంబ సభ్యులు. 108 అంబులెన్స్ లో స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేయించుకొని, ఇక్కడ ఆక్సిజన్ లేనందున ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న తర్వాత సమత సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షుడు సగినాల.సురేష్, తదితర ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆత్మకూరు డి.ఎస్.పి- ఆర్. రామాంజీ నాయక్ కి నాపై దాడి చేసిన విషయాన్ని తెలియపరచి, ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

**బడిడు పిల్లలు బడిలోనే ఉండాలి**

**మెదక్ జిల్లా విద్యాధికారిణి శ్రీమతి విజయ ...**




**మెదక్ జిల్లా ప్రతి నిధి ఏప్రిల్ 18 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులకార్యక్రమంలో భాగంగా తేదీ 18 ఏప్రిల్ 2026 శనివారం రోజున హవేలీ ఘనపూర్ మండల పరిధి లోని....జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి యందు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా విద్యాధికారిణి శ్రీమతి విజయ గారు హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ జిల్లా విద్యాధికారిని విజయ మాట్లాడుతూ..
బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని,
ప్రభుత్వ పాఠశాలలో ఇప్పుడు సకల వసతులు ఉన్నాయని , పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలో లభిస్తుందని, ఇది గ్రామీణ విద్యార్థులకు మంచి అవకాశం అని విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు, యువత గ్రామ పెద్దలు అందరూ సహకరించాలని మన గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే మన విద్యార్థులను చదివించాలని ఆమె గ్రామస్తుల ఉద్దేశించి అన్నారు. మరియు ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ మాట్లాడుతూ
ప్రభుత్వ పాఠశాలలో ఇప్పుడు అన్ని వసతులు ఉన్నాయని వచ్చే విద్యా సంవత్సరం నాటికి మండలంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రభుత్వము కల్పించిన ప్రతి సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. చాలామంది గ్రామీణ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తున్నారని వారికి సులభముగా చదువుకోడానికి ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబులు , కరాటే , యోగా మరియు సందర్శన ప్రదేశాలకు తీసుకపోవడం ముఖ్యమైనటువంటి విషయాల పైన ప్రత్యేకమైన కోచింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందని,
లిఇవన్నీ అవకాశాలు సద్వినియోగం చేసుకొని గ్రామీణ విద్యార్థులు మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు
అనంతరం విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బడిబాటకు సంబంధించిన కరపత్రంను విడుదల చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా జమీా అధికారి. రాజు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్, మల్లారెడ్డి, శ్రీనివాస్ ,. శశి కుమార్, ఎల్లం, రాజు, సంతోషి కుమారి, కృష్ణవేణి, విమల, గంగమణి, స్వప్న రాజేందర్ రెడ్డి, చక్రపాణి శశి కుమార్ రెడ్డి, సందీప్ కృష్ణ , త్యార్ల శ్రీనివాస్, మరియు ప్రజా ప్రతినిధులు గ్రామ యువత విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారముకై ధర్నా

**సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ అమలుకై ఏపీ టిఎఫ్ డిమాండ్.**







**ఓబులవారిపల్లి ఏప్రిల్ 18 రిపబ్లిక్ న్యూస్.**
ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం మదనపల్లె లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై అన్నమయ్య జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షుని ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జానం మధుసూదన యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల చులకన భావంతో వ్యవహరిస్తుందని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని,గత మూడేళ్లుగా రావాల్సిన ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని,అలాగే పిఆర్సి కమిటీని నియమించి మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగుల యొక్క కష్టాలను తెలుసుకొని వారికి రావలసిన న్యాయమైనబకాయిలను మరియు సరెండర్ లీవుల ఎంకాష్మెంట్ ను ప్రకటించాలన్నారు, అవి ఇప్పటివరకు చెల్లించకపోవడం శోచనీయమన్నారు,నేటి జీవన విధానానికి అనుగుణంగా మారుతున్న మరియు మారిన ధరల రేటుకు అనుకూలంగా జీతభత్యాలను పెంచుట ప్రభుత్వం యొక్క బాధ్యత అని కానీ ప్రభుత్వం దానిని తుంగలో తొక్కి ఉద్యోగుల నోట్లో మట్టి కొడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇకనైనా మా న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు రావాల్సిన మధ్యంతర భృతి 30% ప్రకటించాలని,12వ పిఆర్సి కమిటీని అమలు చేయాలని, .అలాగే సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి,సిపిఎస్ ను రద్దు చేయాలన్నారు, కేజీబీవీలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు,మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం కుటిల తత్వానికి నిదర్శనమని, ప్రభుత్వానికి ఇది తగదు అని తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల ఉపాధ్యాయుల వలనే నేడు పటిష్టమైన స్థితిలో ప్రభుత్వాన్ని నడుపుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ ఆశాజ్యోతి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇది గమనించి ఉద్యోగులపై దృష్టి సారించి న న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు, ఉపాధ్యాయ ఉద్యోగుల వలన రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగాం అని, ఎన్నోసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి పలు సభలలో తెలియజేశారు, కానీ ,వారి యొక్క సమస్యలను పరిష్కరించుటలో మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు, వెంటనే ఉద్యోగుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి మరియు విద్యా శాఖ మంత్రి ప్రతిస్పందించి తగు చర్యలను తీసుకొని మాకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని తెలియజేశారు, ఏపీ టిఎఫ్ ఓబులవారిపల్లి మండల కమిటీ అధ్యక్షురాలు శ్రావణి మాట్లాడుతూ మహిళ ఉపాధ్యాయినీలకు పనిచేసే ప్రదేశంలో రక్షణ కల్పించాలని, ప్రసూతి సెలవులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు, అలాగే దూరప్రాంత బదిలీలు, బిడ్డ తల్లి అయిన ఉపాధ్యాయినీలకు పాఠశాలలో చైల్డ్ కేర్ సౌకర్యము కచ్చితంగా కల్పించాలని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఉపాధ్యాయులందరికీ ఎంటిఏ అమలు చేసి రెగ్యులరైజ్ చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అనంతరం ఏపీటీఎఫ్ నాయకులు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ న్యాయమైన మీ కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే నా వంతు సహకారం అందిస్తానని ఆయన వారికి హామీ ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో అన్నమయ్య
జిల్లా వైస్ ప్రెసిడెంట్ పా ణ్యం నారాయణ, బిల్లు నాయక్, శ్రీనివాసులు, రామకృష్ణ,శంభు ప్రసాద్, జిల్లాగౌరవ సలహాదారులు గుంజు కృష్ణయ్య, రాయచోటి మండల ప్రెసిడెంట్ గిరిబాబు, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఆలీ, ఓబులవారిపల్లె మండలం ప్రెసిడెంట్ శ్రావణి, వీరబల్లి మండల ప్రెసిడెంట్ గంపల మహేశ్వరయ్య, వాల్మీకిపురం మండల ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీ జి కవిత, మరియువెంకటరమణ, వాల్మీకిపురం గౌరవ సలహాదారులు సిద్దయ్య ఉపాధ్యాయులు, మహిళ ఉపాధ్యాయనీలు భారీ సంఖ్యలోపాల్గొన్నారు.

# పారిశుధ్యం పై అశ్రద్ధ వద్దు




**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 18 రిపబ్లిక్ న్యూస్**
గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం పై అశ్రద్ధ చేయరాదని డివైఎంపీడీవో గఫూర్ అన్నారు. శనివారం చౌడేపల్లి ,చింతమాకులపల్లి గ్రామపంచాయతీలలో ఆయన పారిశుద్ధ చర్యలపై అదే విధంగా ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ల వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తడి పొడి చెత్త జిల్లా వద్దకు వెళ్లి సేకరించాలని తెలియజేశారు ఆ సమయంలో పిడిఓలు తప్పక పర్యవేక్షణ ఉండాలన్నారు నోట్ క్యామ్ నందు ఫోటోలు తీసి పి ఆర్ వన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పుదీపట్లలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శులు పిడిఓ నరేష్ కుమార్ హరిత తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో బయోడైజెస్టర్ ప్రారంభం

- తడి చెత్తకు శాశ్వత పరిష్కారం

**24 గంటల్లోనే చెత్త నుండి ఎరువు తయారీ**

**రోజుకు 1000 కేజీల తడి చెత్త ప్రాసెసింగ్ సామర్థ్యం**

**వ్యవసాయం, హార్టికల్చర్‌కు నాణ్యమైన ఎరువు**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**







**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 18 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణంలో తడి చెత్త నిర్వహణను శాస్త్రీయంగా, సమర్థవంతంగా చేపట్టేందుకు ఆధునిక బయోడైజెస్టర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం నంద్యాల పట్టణంలోని పొన్నాపురం కాలనీలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా 17 లక్షలతో నిర్మించిన బయోడైజెస్టర్ యంత్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ బయోడైజెస్టర్ సౌకర్యం ద్వారా రోజుకు సుమారు 1000 కిలోల తడి చెత్తను వినియోగించి, కేవలం 24 గంటల వ్యవధిలోనే అధిక నాణ్యత గల ఎరువుగా మారుస్తుందని తెలిపారు. ఈ ఎరువును వ్యవసాయ భూముల్లో, పండ్ల తోటలలో, అలాగే గృహ స్థాయిలో పెంచుకునే మొక్కలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. తయారైన ఎరువును మరింత మెరుగైన నాణ్యతతో పొందేందుకు సుమారు 30 రోజులపాటు ప్రత్యేక గుంతల్లో నిల్వ ఉంచితే, అది మెత్తటి పొడి రూపంలోకి మారుతుందని, అనంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని చిన్న, పెద్ద హోటళ్ల యజమానులు తమ వద్ద ఉత్పత్తి అయ్యే తడి చెత్తను ఈ బయోడైజెస్టర్ ద్వారా కంపోస్ట్‌గా మార్చుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా హోటల్ యాజమాన్యాలకు అవగాహన కల్పించేందుకు త్వరలో ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, పట్టణంలోని హాస్టల్స్ నుండి ఉత్పత్తి అయ్యే తడి చెత్తను కూడా ఈ కేంద్రానికి తరలించి ఎరువుగా మార్చుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆధునిక సౌకర్యాన్ని మున్సిపల్ అధికారులు సమర్థంగా వినియోగించుకుని, పట్టణంలో తడి చెత్త నిర్వహణను మెరుగుపరచాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణాన్ని శుభ్రంగా, పర్యావరణహితంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. మొత్తంగా, బయోడైజెస్టర్ సౌకర్యం ద్వారా తడి చెత్తను విలువైన వనరుగా మార్చుకుంటూ, నంద్యాలను స్వచ్ఛమైన, సుస్థిర పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ఇది ఒక కీలకమైన అడుగుగా నిలుస్తుందన్నారు. పట్టణ స్వచ్ఛతను మరింత బలోపేతం చేయడంలో ఇది కీలకమైన ముందడుగు అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం

**ఆరోగ్య కేంద్రాలలో సరిపడా హెచ్.ఐ.వి పరీక్షా కిట్లు సరఫరా చేయాలి**

**జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శారదబాయి**





**నంద్యాల, ఏప్రిల్ 18, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణ ఆరోగ్య కేంద్రము గాంధీనగర్ జిల్లాలో గత మాసము ఏప్రిల్ నుండి మార్చి వరకు ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం అమలు చేసిన పనితీరు పై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. నంద్యాల జిల్లాలో గత మాసం ఏప్రిల్ నుండి మార్చి వరకు ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం అమలు చేసిన పనితీరును సమీక్ష సమావేశం జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శారదబాయి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్.శారదబాయి మాట్లాడుతూ ఎయిడ్స్ నియంత్ర సిబ్బంది సమయపాలన పాటించి వారి విధులకు హాజరు కావాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని ఆరోగ్య కేంద్రాలలో వివక్ష రహిత హెచ్.ఐ.వి పరిక్షలు, కౌన్సెలింగ్ నిర్వహించాలని, ఐ.సి.టి.సి కేంద్రాల సిబ్బంది వారికీ కేటాయించిన ప్రాథమిక, సామజిక ఆరోగ్య కేంద్రాలలో సరిపడా హెచ్.ఐ.వి పరీక్షా కిట్లు సరఫరా చేయాలని సూచించారు. ఏ.ఆర్.టి కేంద్రాల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది సమన్వయంతో గర్భవతులకు, హై రిస్క్ ఉన్న వారిని చరవాణి ద్వారా ఫాలోఅప్ చేయాలని క్రమం తప్పకుండ మందులు వాడేలా చూడాలని, సకాలములో వైరల్ లోడ్ రక్తపరీక్షలు ఇతర సేవలు అందించాలని సూచించారు. అలాగే రోజూ రోజువారీ నివేదికలు 100 % ఆన్ లైన్లో చేయాలనీ సూచించారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సమస్థ ఆదేశాల ప్రకారము మిషన్ ఎయిడ్స్ సురక్షా మార్గదర్శకాలు 100% అమలు చేయాలని కార్యాచరణ ప్రణాళికా అనుసరించి జిల్లాలో క్షేత్ర స్థాయిలో అవగాన కార్యక్రమాలు నిర్వహించి అందరు వారి యొక్క హెచ్.ఐ.వి స్థితిని తెలుసుకునేలా ప్రోత్సహించి 95 % పరిక్షలు చేయాలనీ, అలాగే హెచ్.ఐ.వి ఉన్నవారు అందరు ఏ.ఆర్.టి.కి అనుసందానము చేసి 95% క్రమం తప్పకుండ మందులు వాడేలా చూడాలని, ప్రతిఒక్కరికి సకాలములో వైల్ లోడ్ రక్తపరీక్షలు చేయాలని 99 % సూచించారు. ఈ కార్యక్రమములో క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, ఏ.పీ.సాక్స్.సాంకేతిక నిపుణులు శశిధర్ రెడ్డి, జిల్లా గణాంక సహాయకులు దేవి శంకర్ గౌడ , క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ రాజ్యాలక్ష్మీ, ఏ.ఆర్.టి. మెడికల్ ఆఫిసర్ డాక్టర్.నౌషీన్, ఐ.సి.టి.సి, ఏ.ఆర్.టి, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో జలధార-జలహారతి కార్యక్రమం వేగవంతం

**కాలువల శుభ్రతకు కలెక్టర్ ప్రత్యేక దృష్టి**

**సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి**

**కాలువల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు**

**చెత్త వేస్తే భారీ జరిమానాలు - కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 18 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణంలో నీటి వనరుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ "జలధార–జలహారతి" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం పట్టణంలోని పొన్నాపురం కాలనీలో నిర్వహించిన "స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా కేసీ కాల్వలో పూడికతీత, పరిశుభ్రత కార్యక్రమాలలో కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలోని అనేక కాలువలు పూడికతో నిండిపోవడంతో నీటి ప్రవాహం ఆడంకానికి గురవుతోందని తెలిపారు. కాలువల్లో మొక్కలు, పొదలు అధికంగా పెరగడం వల్ల మురుగు నీటి నిల్వలు ఏర్పడి పారిశుధ్య సమస్యలు తీవ్రతరమవుతున్నాయని పేర్కొన్నారు. కాలువల శుభ్రతపై మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి తక్షణమే సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసి పట్టణంలోని ప్రధాన కాలువలన్నింటినీ దశలవారీగా శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. భవిష్యత్తులో కాలువల్లో చెత్త వేయకుండా నిరోధించేందుకు ప్రతి ముఖ్య కాలువ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నీటి వనరులను కలుషితం చేసే వారిపై భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన నీటిని అందించాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. ఈ శుభ్రత కార్యక్రమాల్లో వార్డు ప్రజాప్రతినిధులు, స్థానికులు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న ఇరిగేషన్ అధికారులు పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మతమార్పిడిల వేధింపులపై చర్యలు తీసుకోవాలని నిరసన




**నంద్యాల ఏప్రిల్ 18 (రిపబ్లిక్ న్యూస్) :** మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ లో ఉన్న సాఫ్ట్వేర్ కంపెనీలో లవ్ జిహాద్ పేరుతో వ్యవస్థీకృతంగా హిందూ అమ్మాయిలని టార్గెట్ చేసుకొని మతమార్పిడులు చేసిన సంఘటన భారతదేశంలోని హిందూ సమాజాన్ని కుదిపివేసింది ఈ సందర్భంగా వి హెచ్ పి పట్టణంలో నిరసన ప్రదర్శన చేస్తూ ప్రైవేట్ కార్యాలయాల్లో ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని డిఎస్పీ కి సమర్పించారు

అమ్మాయిలు లవ్ జిహాద్ బారిన పడకుండా తల్లిదండ్రులు అమ్మాయిలకు తగు సూచనలు చేయాలని అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళి తెలిపారు అమ్మాయిలకు సరైన వయసులో పెళ్లి చేయడం వల్ల ఇటువంటి అనర్థాలు జరగకుండా ఉంటాయని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ధన్ రెడ్డి రాష్ట్ర బజరంగ్దళ్ కన్వీనర్ పోలేపల్లి సందీప్ జిల్లా బజరంగ్దళ్ కన్వీనర్ సమతం రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు

# మహిళా రిజర్వేషన్లపై టీడీపీ, వైసీపీ కపటత్వం

**డీ లిమిటేషన్ తో నష్టం అంటూనే బిల్లుకు అనుకూలంగా ఓటు**

**అమిత్ మాటలను ఎలా నమ్మారు - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు**




**నంద్యాల ఏప్రిల్ 18 (రిపబ్లిక్ న్యూస్) :** మహిళా రిజర్వేషన్లపై టీడీపీ, వైసీపీ కపటత్వం ప్రదర్శిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పేర్కొన్నారు. నంద్యాలలో సిపిఎం జిల్లా కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీ లిమిటేషన్ బిల్లు వల్ల రాష్ట్రానికి నష్టమని టీడీపీ ఎంపీ లావు కృష్ణదేవరాయలు, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి చెప్పారని, అయినా అమిత్ షా ఇచ్చిన హామీ మేరకు బిల్లును బలపరచామని చెబుతున్నారని, మాట తప్పే నైజం ఉన్న బీజేపీలోని అమిత్ షా మాటలను ఎలా నమ్మారని ప్రశ్నించారు. ఇచ్చిన మాటను అమలు చేసిన చరిత్ర బీజేపీకి ఉందా అని ఎండగట్టారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు వంటి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా ఉల్లంఘించారన్నారు. శుక్రవారం పార్లమెంట్ లో జరిగిన ఘట్టాన్ని చూస్తే రాబోయే రోజుల్లో దేశానికి ఎంత ప్రమాదం పొంచి ఉందో అర్థం అవుతుందన్నారు. 2023లోనే ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీ లిమిటేషన్ లింక్ పెట్టి దాన్ని ఆమోదించుకోవాలని చూశారన్నారు. మెజారిటీ లేనప్పుడు ప్రతిపక్షంతో సంప్రదించకుండా ఏకపక్షంగా ఎలా పెట్టారన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఓడిపోతే మహిళా రిజర్వేషన్ బిల్లు ఓడిపోయినట్లు ప్రచారం చేస్తున్నారన్నారు. 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయకుండా అలాగే పెట్టారని, తాము 2024 ఎన్నికల్లోనే అమలు చేయాలని చెప్పామని తెలిపారు. డీ లిమిటేషన్ బిల్లును బలపరచకుండా మహిళలకు అన్యాయం చేశారని చంద్రబాబు మాట్లాడుతున్నారని, ఆయన మహిళలకు ఇచ్చిన ఏ హామీని అమలు చేయకుండా మోసం చేశారని ఎద్దేవా చేశారు. తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మకుండా తిప్పికొట్టాలన్నారు. ఎన్ని స్థానాలు పెరగాలనేది డీ లిమిటేషన్ కమిషన్ 2011 జనాభా ప్రాతిపదికన ప్రతిపాదిస్తుందని బిల్లులో ఉందన్నారు. 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. దాని కోసం దేశ వ్యాప్త ఉద్యమానికి సమాయత్తం అవుతామన్నారు. తండ్రి మాట కోసం రాముడు అడవికి వెళ్ళాడని, అధికారం కోసం మాట తప్పడం బీజేపీ నైజమని, వాళ్ళకు రాముడికి పోలిక లేదని వ్యాఖ్యానించారు. మోడీకి తలొగ్గి టీడీపీ, వైసీపీ రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నాయన్నారు. మోడీ మాట విని బాగుపడిన రాష్ట్రం, పార్టీ లేదన్నారు. మోడీ రాజకీయం కోసం ఆడుతున్న నాటకంలో టీడీపీ, వైసీపీ భాగస్వామ్యం అయ్యాయన్నారు. ఇప్పటికైనా డీ లిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ ముందుకు రావాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా నాయకులు నరసింహ పాల్గొన్నారు.

# స్వర్ణఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర సాధనలో ప్రజల భాగస్వామ్యం కీలకం

**చెత్త రహిత నంద్యాల దిశగా సమగ్ర చర్యలు**

**స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంక్ లక్ష్యం**

**తడిపొడి చెత్త వేరు చేయడం తప్పనిసరి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 18 (రిపబ్లిక్ న్యూస్):** స్వర్ణఆంధ్ర – స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల చురుకైన భాగస్వామ్యం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని పొన్నాపురం కాలనీలో నిర్వహించిన "స్వర్ణఆంధ్రస్వచ్ఛఆంధ్ర" కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వర్ణఆంధ్ర – స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని గత ఏడాది జనవరిలో ప్రారంభించి, ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేక థీమ్‌తో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతతో పాటు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యమన్నారు. ఇంటింటి చెత్తను రోడ్లు, కాలువల్లో వేయకుండా, చెత్త సేకరణ వాహనాలు వచ్చిన సమయంలో తడి, పొడి చెత్తను వేరు చేసి అందజేయాలని ప్రజలకు సూచించారు. డంపర్ బిన్స్ ఉన్నప్పటికీ వాటి చుట్టూ చెత్త వేయడం వల్ల పర్యావరణానికి, మూగజీవులకు హాని కలుగుతుందని పేర్కొన్నారు. అందరూ చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలనే అలవాటు అలవరచుకోవాలని కోరారు. అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని జలధారజలహారతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, భవిష్యత్ తరాలకు నీటి వనరులను సంరక్షించడం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఏప్రిల్ 6న ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. జిల్లాలోని వాగులు, వంకలు పూడికతో నిండిపోవడం వల్ల నీటి ప్రవాహం అడ్డంకులు ఎదుర్కొంటున్నాయని, రెండు నెలల్లో వాటిని శుభ్రపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ముఖ్యంగా పట్టణంలోని చామకాలువలో చెత్త పేరుకుపోవడం వల్ల డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ప్రజలు కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. పట్టణ పరిశుభ్రతను మెరుగుపరచేందుకు సుమారు 130 మంది ఆర్‌పీఎస్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణతో పాటు వ్యర్థాల వర్గీకరణపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. తడి చెత్తను కంపోస్ట్‌గా మార్చడం, పొడి చెత్తను వేరుగా సేకరించడం ద్వారా ఆదాయ వనరులుగా ఉపయోగించుకోవచ్చని వివరించారు. ప్రమాదకర వ్యర్థాలను మాత్రం తప్పనిసరిగా సంబంధిత సిబ్బందికే అప్పగించాలని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నంద్యాల పట్టణానికి మెరుగైన ర్యాంకు సాధించడం లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీల నిర్వహణ, ప్రజా మరుగుదొడ్ల పరిశుభ్రత, వాటి వినియోగంపై ప్రజల అభిప్రాయాలను సేకరించి సేవలను మెరుగుపరచాలని సూచించారు. ప్రస్తుతం పట్టణంలో సుమారు 60 శాతం ప్రజలు పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేస్తుండగా, మిగిలిన 40 శాతం అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు సుమారు 65 వేల ఇళ్లు, 2.65 లక్షల జనాభా ఉన్న పట్టణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ, శానిటేషన్ సిబ్బంది, పి.హెచ్ వర్కర్లు, సూపర్‌వైజర్లు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశుభ్రత ఒక నిరంతర ప్రక్రియ అని, దీని కోసం క్రమమైన పర్యవేక్షణ అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. నంద్యాలను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

# పక్షవాతంతో బాధపడుతున్న మహిళకు ట్రస్ట్ చేయూత

## రెండు నెలల నిత్యావసర సరుకుల పంపిణీ

## మానవత్వం చాటిన చైర్ పర్సన్ నిర్మల మురళి



**అనంతపురం సంక్షేమం, ఏప్రిల్ 18, (రిపబ్లిక్ న్యూస్ ):**
మనసుంటే మార్గం ఉంటుందనే నానుడికి నిదర్శనంగా నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. పక్షవాతంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మహిళకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించి ఆ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచారు.నగరంలోని ఇందిరానగర్‌కు చెందిన 60 ఏళ్ల నారాయణమ్మ గత ఐదు నెలలుగా పక్షవాతంతో మంచానికే పరిమితమయ్యారు. కూలీ పనులు చేస్తూ జీవనం సాగించే భర్త లక్ష్మినారాయణకు కుటుంబ భారం భారంగా మారింది. ఈ పరిస్థితిని గమనించిన నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి స్వయంగా వారి ఇంటికి వెళ్లి సహాయం అందించారు.శనివారం నారాయణమ్మ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా 35 రకాల నిత్యావసర సరుకులతో పాటు బియ్యం ప్యాకెట్‌ను అందజేశారు. ఈ సహాయ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యురాలు సౌధమణి, ఆమె మనవడు తనవ్ పుట్టినరోజు సందర్భంగా సహకారం అందించారు.

**అవసరంలో ఉన్నవారికి చేయూతనందించాలి**

ఈ సందర్భంగా డాక్టర్ నిర్మలమురళి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పనిలో మునిగిపోవడం లేదా అనవసర ఆలోచనలతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే జీవితంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధ్యమవుతాయని గుర్తు చేశారు.అలాగే, సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు తమవంతుగా అవసరంలో ఉన్నవారికి చేయూతనందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార లోపాన్ని నివారిస్తేనే ఆరోగ్యకర సమాజ నిర్మాణం

## మహిళా పోలీస్ మున్నీ



**అనంతపురం సంక్షేమం, ఏప్రిల్ 18,( రిపబ్లిక్ న్యూస్ ):**
పోషకాహార లోపాన్ని నివారిస్తేనే ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని న్యూ రెవెన్యూ కాలనీ–43 మహిళా పోలీస్ మున్నీ అన్నారు. అనంతపురం నవోదయ కాలనీ–5 అంగన్వాడీ కేంద్రం పరిధిలో అంగన్వాడీ వర్కర్ గుజ్జల కమల ఆధ్వర్యంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పోషక పదార్థాల ప్రయోజనాలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత తల్లులతో సమావేశం నిర్వహించారు. పిల్లలు, తల్లుల్లో పోషకాహార లోపాన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పోషకాహార లోపం రాబోయే తరాల ఆరోగ్యం, అభ్యసనా సామర్థ్యం, ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. పోషకాహార లోపం ప్రభావం ఐదేళ్లలోపు పిల్లలు, తల్లుల మరణాల రేటుపై కూడా ఉంటుందన్నారు. శారీరక, మానసిక ఎదుగుదల కుంటుపడుతుందని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లలు, మహిళల్లో పోషకాహార స్థితిని మెరుగువరచడమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోషణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలు, కౌమార దశలోని వారు, గర్భిణులు, పాలిచ్చే తల్లుల పోషకాహార ఫలితాలు మెరుగుపరచాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరని అభిప్రాయపడ్డారు. పోషకాహార లోపంతో అనేక సమస్యలు వెంటాడుతాయన్నారు. ముఖ్యంగా ఎదగడానికి, నేర్చుకోవడానికి, అభివృద్ధి చెందడానికి అవసరమైన పోషకాలు చాలా అవసరమవుతాయని ఏ.ఎన్. ఎం అనిత స్పష్టం చేశారు. ముందుగా అందుబాటులో చౌకగా దొరికే పోషకాహార పదార్థాల గురించి వివరించారు. అంగన్వాడీ వర్కర్ వరలక్ష్మి, ఆశా కార్యకర్త వరలక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# రవికుమార్ కుటుంబానికి సాహిత్య సమాఖ్య రూ.56 వేల ఆర్థిక సహాయం అందజేత



**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 18,అనంతపురం**
ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆంధ్రజ్యోతి కల్చరల్ రిపోర్టర్ గొల్ల దాసరి రవికుమార్ కుటుంబానికి అనంత సాహిత్య సాంస్కృతిక సమాఖ్య అండగా నిలిచింది. సమాఖ్య ఆధ్వర్యంలో రూ.56,000 ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి చేయూతనిచ్చారు.
ప్రఖ్యాత సాహితీవేత్త, మానవతావేత్త డా. శాంతి నారాయణ, తరిమెల అమర్నాథ్ రెడ్డి, డా. రాధేయ, ప్రజాశక్తి రవిచంద్ర, కొత్తపల్లి సురేష్ నాయకత్వంలో సాహిత్య, సాంస్కృతిక, పత్రికా రంగాలకు చెందిన పలువురు కళ్యాణదుర్గం రోడ్డులోని రవికుమార్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు.ఈ సందర్భంగా రవికుమార్ కుమార్తెల విద్యాభ్యాసానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి సాహిత్య, పత్రికా రంగాల నుంచి పూర్తి మద్దతు ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ శాస్త్రి, మధురశ్రీ, అడవాల శేషగిరి రాయుడు, డా. జెన్నే ఆనంద్, సీనియర్ పాత్రికేయులు మార్కండేయులు, ఏమినేని రవిచంద్ర, పయ్యావుల ప్రవీణ్, జంబుల రమేష్ రెడ్డి, అనంతసీమ డేవిడ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# అక్రమ మైనింగ్ పై కన్నెర్ర

## గంజిహళ్లి గ్రామస్తులు నిరసన...!





**ఎమ్మిగనూరు, ఏప్రిల్, 18,(రిపబ్లిక్ న్యూస్ ):**
ఎమ్మిగనూరు నియోజకవర్గం లో గోనెగండ్ల మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామంలో అక్రమ మైనింగ్ తరిలిస్తున్నారని గంజిహళ్లి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు.శనివారం గంజిహళ్లి గ్రామంలో అనుమతికి మించి మట్టి తోలడం తో గ్రామస్తులు,జెసీపీ,టిప్పర్లను అడ్డుకొని టిప్పర్లను వెనకు పంపించారు.ఈ సందర్భంగా గంజిహళ్లి గ్రామస్తులు మాట్లాడుతూ ఓ ఇటుకల తయారీ కాంట్రాక్టర్ మైనింగ్ అధికారులకు లక్ష రూపాయలు చలానా కట్టి 1000 క్యూసేల మీటర్ల లో మట్టి తవ్వడానికి మైనింగ్ ఆధికారులు ఇటుకల కాంట్రాక్టర్ అనుమతి ఇచ్చారు. దింతో ఇటుకల కాంట్రాక్టర్ గంజిహళ్లి చెరువు లో అనుమతి మించి మట్టిని తరిలించారని గ్రామస్తులు అడ్డుకున్నారు.ఇటుకల కాంట్రాక్టర్ గత పది రోజులు



నుంచి రోజు 30 ట్రిప్పర్ల తో రాత్రి, పగలు,మట్టిని, కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, కోడుమూరు,తదితర ప్రాంతాలకు మట్టిని తరిలిస్తున్నారు.దింతో చెరువు చుట్టూ పక్కల ఉన్న రైతుల ,వ్యవసాయ బోర్లు ఎండిపోతున్నాయి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక రైతులకు మట్టిని తోలడానికి ఆధికారులు అనుమతి ఇవ్వలేదు.అయితే రైతు చిట్యాల దివాకర్ తన పోలంలో సారవంతమైన మట్టిని, తన ట్రాక్టర్ తీసుకొని వెళ్లితే అక్కడ పోలీసులు పోనివ్వలేదు.దివాకర్ పై పోలీసులు అతి ఉత్సాహం చూపారు .ఇటుకల కాంట్రాక్టర్ మట్టిని తోలుకోవడానికి శుక్రవారం తో గడువు ముగిసిన,ఇటుకల కాంట్రాక్టర్ శనివారం కూడా మట్టిని తరిలించడం తో గ్రామస్తులు నిరసన కార్యక్రమం చేపట్టారు.దింతో సీఐ చంద్రబాబు సమస్య పై జోక్యం చేసుకోవడం సమస్య సద్దుమనిగింది.కావునా జిల్లా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గంజిహళ్లి గ్రామంలో చెరువు లో మట్టిని ఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు.అలాగే చెరువు లోమట్టి స్థానిక రైతులకు తోలుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు.

# రైతు బజార్లలో రైతులకే ప్రాధాన్యం : కలెక్టర్ డా. ఏ.సిరి

## దళారీలకు నో చెప్పి రైతులే ఉత్పత్తులు విక్రయించాలి - మౌలిక వసతులు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 18)**
రైతు బజార్ల ద్వారా రైతులు నేరుగా తమ ఉత్పత్తులను విక్రయించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. నిర్ణీత ధరలకు నాణ్యమైన కూరగాయలు వినియోగదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
శనివారం స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలోని సీ క్యాంప్ రైతు బజార్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూరగాయలు విక్రయిస్తున్న రైతులు, కొనుగోలు చేస్తున్న వినియోగదారులతో మాట్లాడి బజార్ పనితీరును సమీక్షించారు.
రైతులతో మాట్లాడిన కలెక్టర్, స్టాళ్ల కేటాయింపు, వసతులు, రోజువారీ అమ్మకాలు, పంటల ఖర్చులుఆదాయం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రైతులు స్టాళ్ల కొరత ఉందని తెలియజేయడంతో సమస్యల జాబితా సిద్ధం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు సూచించారు.
వినియోగదారులతో కూడా మాట్లాడిన కలెక్టర్, తాజా కూరగాయలు అందుతున్నాయా, నిర్ణీత ధరలకు విక్రయిస్తున్నారా, తూకాల్లో లోపాలున్నాయా అని విచారించారు.
రైతు బజార్‌లో దళారీలకు అవకాశం లేకుండా కేవలం రైతులకే స్టాళ్లు కేటాయించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతు నిజస్వరూపాన్ని నిర్ధారించిన తరువాతే స్టాళ్లను కేటాయించాలని అధికారులకు సూచించారు.
అదేవిధంగా వ్యర్థమైన కూరగాయలు, ఆకు కూరలతో బయో కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, వర్మీ కంపోస్ట్‌ను రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు బజార్‌లో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.

# రాముడిపై నోరు పారేసుకున్న ప్రకాశ్ రాజ్

## నటుడి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం

## మండిపడ్డ జనసేన నేత నాగబాబు



**అమరావతి ఏప్రిల్ 18,( రిపబ్లిక్ న్యూస్ ):**
ఇటీవల కేరళ సాహిత్యోత్సవంలో ప్రకాశ్ రాజ్ రామాయణం గురించి చేసిన వ్యాఖ్యలు చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. రాముడు ఉత్తరాది కూలీ అని, దక్షిణాదికి వలస వచ్చాడని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పలు ప్రాంతాలలో ఆయనపై రామభక్తులు కేసులు వేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి సైతం ప్రకాశ్ రాజ్‌పై పరువునష్టం దావా వేసి, లీగల్ నోటీసులు పంపారు. ఆయన సహ నటీనటులు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. మరికొందరైతే ప్రకాశ్‌రాజ్ నటిస్తున్న సినిమాలను బాయ్‌కాట్ చేయాలని పిలుపు నిస్తున్నారు. ప్రకాశ్ రాజ్‌ను సినిమాల నుండి తొలగించాలని సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు, నిర్మాత, జనసేన శాసనమండలి సభ్యులు నాగబాబు సైతం ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా ఆయన తన మనసులోని భావాలను వ్యక్తం చేశారు. 'శ్రీరాముడు కేవలం హిందువుల దేవుడు మాత్రమే కాదు. ఆయన ధర్మానికి ప్రతీక. ఆయనను అవమానించడం లేదా తగ్గించాలని చూడటం ధైర్యం కాదు... అహంకారం! మానసిక అంధత్వం వల్ల జరిగే పొరపాటు అది' అని అన్నారు.రాముడిని ఎగతాళి చేసేవారు తమని తాము నష్టపర్చుకుంటున్నారని, అజేయమైన ధర్మాన్ని కాపాడే శక్తులు నిరంతరం పని చేస్తుంటాయని నాగబాబు అభిప్రాయ పడ్డారు. చరిత్రలో న్యాయానికి వ్యతిరేకంగా నిలిచినవారు పతనమయ్యారని, అదే విధంగా రాముడిపై విషం చిమ్మే వారి భవిషత్తు కూడా అదే అవుతుందని నాగబాబు అన్నారు. 'రాముడి పేరే ఓ కవచమని, ఆయన కథ ఖడ్గమని, ఆయన ఉనికి నాగరికతకు అచంచలమైన కోట' అని నాగబాబు ఆ పోస్ట్‌లో పేర్కొంటూ, ఇన్ డైరెక్ట్‌గా ప్రకాశ్ రాజుకు స్టాం÷–రగ్ కౌంటర్ ఇచ్చారు. తాజాగా ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశించి నాగబాబు మరో ట్వీట్‌ను పోస్ట్ చేశారు. 'ప్రకాశ్ రాజ్‌గారూ మీరు... నాస్తికుడినని చెప్పారు. అయితే మీ తల్లి అంత్యక్రియలను ఆవిడ విశ్వాసాన్ని పరిగణనలోకి తీసుకుని క్రైస్తవ పద్ధతిలో మీరు నిర్వహించారు. అది కొడుకుగా మీ బాధ్యత అని మేం గౌరవించాం. అదే భావనతో మీరు కోట్లాదిమంది నమ్మకాన్ని గౌరవించాలి. నాస్తికత్వం అంటే దేవుళ్ళను లేదా విశ్వాసాలను ఎగతాళి చేయడం కాదు. అది ఒక తార్కిక ఆలోచనా విధానం. హిందూమతం మాత్రమే నాస్తికత్వాన్ని కూడా ఓ తాత్విక ఆలోచనగా అంగీకరిస్తుంది. అలాంటి సంప్రదాయాన్ని నిర్లక్ష్యం చేయడం తార్కికత కాదు... అగౌరవపర్చడం. ఇతర దేశాల్లో అయితే ఇలాంటి మాటలు చెప్పినందుకు మీరు తీవ్రమైన ఇబ్బందులకు లోనయ్యేవారు. నేను మీ గురించి చేస్తున్న చివరి వ్యాఖ్య ఇదే. ఇక మీదట మీదో వాదించను' అని నాగబాబు తెలిపారు. మరి దీనిపై ప్రకాశ్ రాజ్ ఎలా స్పందిస్తాడో చూడాలి.